


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 30, జూన్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-

## అమిత్ షా వ్యాఖ్యలపై..
# కేటీఆర్ కౌంటర్

- బీజేపీ - కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు
- బీఆర్ఎస్ ను ఒంటరిగా ఎదుర్కోలేక కుట్రలు
- ఆరోపణలే కాదు.. విచారణ జరిపించండి



**అక్షర విజేత, హైదరాబాద్:**

నిజామాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంగా మారిందని చెప్పే అమిత్ షా, ఆ ఆరోపణలపై విచారణకు ఎందుకు ఆదేశించటం లేదని ప్రశ్నించారు.

**సీబీఐ, ఈడీ విచారణకు ఏం అడ్డు వస్తోంది..**

"దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ ఉన్నాయి కదా? అవినీతిపై విచారణ జరిపించడానికి ఏం అడ్డొస్తుంది? ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీకి కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ. ఇదే కమ్మక్కు రాజకీయాలతో రేవంత్ వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా?" అంటూ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక, రేవంత్ రెడ్డిని బీజేపీ పావుగా వాడుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

**ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలు ఏమయ్యాయి..**

మునుపటి ప్రసంగాలను గుర్తు చేస్తూ, "దేశ ప్రధాని మోదీ గతంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి 'ఆర్.ఆర్. టాక్స్' పేరిట ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని స్వయంగా ఆరోపించారు.



# మనోవ్యథ..తీరేదెలా?

**ఎడిటర్ డా॥.అనిల్ కుమార్**

చదువు పాడుచేసుకోవద్దన్నందుకు పదో తరగతి విద్యార్థిని తల్లిని చంపేసింది. మానసిక ఒత్తిడిని భరించలేక మరో యువతి రైలు పట్టాలపై కారు నడిపి హల్‌చల్ చేసింది. హృదయవేదన భరించలేక ఓ జర్నలిస్టు ఉరికొయ్యకు వేలాడింది. తండ్రి బైక్ కొనివ్వలేదని బాలుడు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పంట పండలేదని ఓ రైతు పురుగుల మందు తాగి జీవిడిచాడు. ఒకటి కాదురెండు కాదుకారణాలు ఏవైనా నిత్యం ఇలాంటి ఘటనలు కోకొల్లలు. పొద్దున్నే పేపర్ తిరగేసినా, టీవీ పెట్టినా, స్మార్ట్‌ఫోన్ ఆన్ చేసినా ఇలాంటి వార్తలు మనసును కలిచేస్తూఅని నిట్టూర్పు విడిచేలా చేస్తాయి. ఇంత చిన్న విషయానికే ఆత్మహత్య చేసుకోవాలా అని మనం అనుకోవచ్చుకాఅప్పటికి వాళ్లకు అదే పెద్ద సమస్య. ఆ క్షణంలోనే ధైర్యం చెప్పి, ఓదార్చే చేతులు ఉండాలి టెలిమానస్ ఆ లోటు తీరుస్తుంది.మనసుఅది ప్రత్యేకంగా కనిపించేదేం కాదు. కానీ మనిషి జీవితాన్ని శాసిస్తుంది. మనసు ప్రశాంతంగా ఉన్నంతవరకు జీవితం సంతోషంగానే ఉంటుంది. అది డిస్టర్బ్ అయితేనే సమస్యలు చుట్టు ముట్టేస్తాయి.

- క్షణికావేశం అనర్థాలకు మూలం
- ఆత్మీయత పంచి, ఆలోచనలు మార్చే 'టెలిమానస్'
- ఆత్మహత్యలు, ఆరోగ్య సమస్యలపై
- ఫోన్‌లో నిపుణుల కౌన్సిలింగ్
- మూడేండ్లలో 21 లక్షల ఫోన్‌కాల్స్ రోజూ మూడున్నరవేల మంది
- హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదిస్తున్న వైనం
- సమాజంలో పెరుగుతున్న మానసిక ఆందోళనలు, రుగ్మతలు

# జూరాలకు వరద ఉధృతి

## 12 గేట్లు ఎత్తివేత, భారీగా నీటి విడుదల



## తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి నోటిఫికేషన్ విడుదల

### రేపు నామినేషన్, జూలై 1న ఎన్నిక





## పూరీ జగన్నాథ రథయాత్ర తొక్కిసలాటపై రాహుల్ గాంధీ స్పందన

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. "పూరీలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన భక్తులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. సహాయ చర్యలను వేగవంతం చేయాలని, ఈ విషయంలో సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..



**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పార్టీ బలోపేతానికి భాగంగా, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి నోటిఫికేషన్ విడుదల

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదలైంది. పార్టీకి చెందిన అధికార వర్గాలు సోమవారం (జూన్ 30) నామినేషన్ దాఖలు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు వెల్లడించాయి. ఎన్నిక ప్రక్రియ ప్రకారం, జూలై 1న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు.ఇప్పటికే పదవి కోసం ఆసక్తి చూపుతున్న అభ్యర్థులు తమ నామినేషన్లను రేపు సమర్పించాల్సి ఉంటుంది. పార్టీ శ్రేణుల్లో ఈ ఎన్నికపై ఆసక్తికర వాతావరణం నెలకొంది. కొంతమంది నేతల పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ, అధికారికంగా ఎవరు బరిలో దిగుతున్నారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# జూరాలకు వరద ఉధృతి

## 12 గేట్లు ఎత్తివేత, భారీగా నీటి విడుదల

అక్షర విజేత, హైదరాబాద్:

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జూరాల ప్రాజెక్టుకు వరద పోటు పెరిగింది. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకూ ప్రాజెక్టులోకి 1.50 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చిందని అధికారులు వెల్లడించారు. దీంతో అప్రమత్తమైన జూరాల ప్రాజెక్టు అధికారులు 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

ప్రస్తుతం స్పిల్‌వే ద్వారా 1,16,424 క్యూసెక్కులు, పవర్ హౌస్ ద్వారా 25,785 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఇతర డిమాండ్లను కలుపుకుని మొత్తం 1,43,656 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టు నుంచి బయటకు వెళ్తోంది.

(భీమా లిఫ్ట్ 650 క్యూసెక్కులు, కొయిలసాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 290 క్యూసెక్కులు విడుదల చేశారు.)

జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.300 మీటర్లు వద్ద ఉంది. మొత్తం నీటినిల్వ 7.279 టీఎంసీలు కాగా, ఇందులో 3.572 టీఎంసీలు జీవ నీటిగా (లైవ్ స్టోరేజ్) ఉంది.

ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను కఠినంగా కొనసాగిస్తున్నారు. ప్రాజెక్టు దిగువన నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..

మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్కో వైస్ ప్రెసిడెంట్, ముగ్గురు జనరల్ సెక్రటరీలను నియమించే విధంగా పార్టీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో, ఆదిలాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గానికి కే.రఘువీర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమితుడయ్యారు.

**ఇతర నియామకాల్లో:**

కరీంనగర్– నాయిని రాజేందర్ రెడ్డి (ఎమ్మెల్యే)
జహీరాబాద్ – బండి రమేష్
పెద్దపల్లి – గాలి అనిల్ కుమార్
నిజామాబాద్ – బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ)
మెదక్ – ఆలం ఖాన్
మల్కాజ్‌గిరి – భసవరాజు సారయ్య (ఎమ్మెల్సీ)
భోనగిరి – కోమటిరెడ్డి వినయ్ రెడ్డి
వరంగల్ – చిట్ల సత్యనారాయణ
మహబూబ్‌బాద్ – పొట్ల నాగేశ్వర్ రావు
ఖమ్మం – శ్రావణ్ కుమార్ రెడ్డి
చేవెళ్ల – బొంతు రామ్మోహన్
మహబూబ్‌నగర్ – ఎం. వేణు గౌడ్
సికింద్రాబాద్ – హనుమండ్ల జాన్సీరెడ్డి
హైదరాబాద్ – చిన్నపాటల సంగమేశ్వర్
నాగర్ కర్నూల్ – కొండేటి మల్లయ్య
నల్గొండ – నమిడ్ల శ్రీనివాస్

ఈ నియామకాల ద్వారా, కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో కొత్తగా నియమితులైన ఈ నాయకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# పూరీ జగన్నాథ రథయాత్ర తొక్కిసలాటపై రాహుల్ గాంధీ స్పందన



ఈ విషాదం ఒక తీవ్రమైన హెచ్చరిక %–% ఇంత పెద్ద కార్యక్రమాలకు, భద్రతా ఏర్పాట్లు, జనసమూహ నిర్వహణ సన్నాహాలను తీవ్రంగా పరిగణించి పూర్తిగా సమీక్షించాలి. ప్రజల ప్రాణాలను రక్షించడం చాలా ముఖ్యమైనది , ఈ బాధ్యతలో ఎటువంటి లోపాలు ఆమోదయోగ్యం కాదు." అని రాహుల్ గాంధీ తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

పూరీ జగన్నాథ రథయాత్ర ప్రారంభం కాగా.. ఆదివారం తెల్లవారుజామున తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. 60 మంది వరకు భక్తులకు గాయాలు అయ్యాయి.

# మనోవ్యథ..తీరేదెలా?

నెగటివ్ ఆలోచనలు మస్తిష్కాన్ని మసకబారుస్తాయి. 'నా' అనుకునే వాళ్లు దూరం అయితేనో, జీవితంలో సక్రమమైన స్నేహం, తోడు లేకుంటేనో, నమ్మకద్రోహం, అణచివేత, ఆందోళన, ఆవేదన, భవిష్యత్‌పై భయం ఏర్పడితే కలిగే మనోవ్యథ మనసును అల్లకల్లోలం చేస్తుంది. ఆ సమయంలోనే జీవితం వృథా%ూ%నాకెవరూ లేరు అనే బలహీనక్షణాలు మనిషిని కుంగుబాటుకు గురి చేస్తాయి. ఆ ఒక్క క్షణాన్ని ఆత్మస్థైర్యంతో దాటే యగలిగితే, ఆ తర్వాత జీవితం దానంతట అదే రాటుదేలుతుంది. బలమైన నిర్ణయాలు బతుకును ధైర్యంగా ముందుకు తీసుకెళ్తాయి. ఆవేశంలో తీసుకొనే నిర్ణయాలు ఎంతటి అనర్థదాయకమో అర్థమైపోతుంది. ఆ 'ఒక్క క్షణమే' మనిషి జీవితంలో కీలకం. దాన్ని షేర్ చేసు కొనే ఆత్మీయత కావాలి. బతుక్కి భరోసా కల్పించి, ధైర్యాన్ని చెప్పే నేస్తం కావాలి. కొన్ని విషయాలను ప్రత్యక్షంగా తోటివాళ్లతో షేర్ చేసుకోలేం. మనసు కుంగు బాటుకు గురవుతూనే ఉంటుంది. అలాంటి వారికి ఉపశమనం కల్పించేందుకు ఏర్పాటు చేసిందే టెలిమానస్%ూ% ఇక్కడ మీ గోప్యతకు రక్షణ ఉంటుంది. సమస్యలకు పరి ష్కారం లభిస్తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. జీవితంపై కోల్పోయిన నమ్మకాన్ని మళ్లీ పునరుజ్జీవింపచేస్తుంది.

**గోప్యతకు భరోసా..ఇవీ నెంబర్లు**

ప్రజల గోప్యతకు భంగం కలగకుండా సేవలందించేందుకు టెలిమానస్ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని పలువురు నిపుణులు చేసిన సూచన మూడేండ్ల క్రితం కార్యరూపం దాల్చింది. రోజుకు 24 గంటలు పని చేసేలా దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన టెలిమానస్ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేశారు. ఫోన్ నెంబర్లు 21441645/ 1800-891-4416. మూడేండ్లలో ఈ సేవలను 21 లక్షల మంది వినియోగించుకున్నారు.

**15 శాతం మానసిక రోగాలే..**

మనిషిని సతమతం చేస్తున్న రోగాల్లో 15 శాతం మానసిక రోగాలే ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. 1993 నాటికి 6 నుంచి 7 శాతానికి పరిమితమైన మానసిక రోగాలు 2020 నాటికే గణనీయం గా పెరిగినట్టు గుర్తిం చింది. ప్రపంచ వ్యాప్తంగా ఏటేటా పెరుగు తున్న మానసిక రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఆయా దేశాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. దీంతో భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక విధానాన్ని రూపొందించుకునేందుకు పాలసీ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. ఆ గ్రూప్ 2013లో ప్రభుత్వానికి పలు సిఫారసులు చేసింది.

**తెలుగులోనూ సేవలు**

దేశవ్యాప్తంగా 53 సెంటర్ల ద్వారా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ (నిమ్హాన్స్) ఈ హెల్ప్‌లైన్‌ను నిర్వహిస్తున్నది. బెంగుళూరు ట్రిబుల్ ఐటీ సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నది. తెలుగుతో పాటు మొత్తం 20 భాషల్లో ఈ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి వైద్య నిపుణుల సలహాలను ఉచితంగా తీసుకు నేందుకు వీలు కల్పించింది. 2022 అక్టో బర్ 10న హెల్ప్‌లైన్ ప్రారంభం కాగా 2023 ఏప్రిల్ నాటికి ఒక లక్ష కాల్స్ దాటాయి. అదే ఏడాది డిసెంబర్ నాటికి 11.5 లక్షల కాల్స్ ను స్వీకరించారు. 2024 మే నాటికి 10 లక్షలు, ఏప్రిల్ నాటికి 15 లక్షలు కాల్స్ రాగా, ఈ ఏడాది మార్చి నాటికి ఏకంగా 20 లక్షలు దాటాయి.

**ఫోన్ చేయండి : అర్చన కార్తీక్, టెలిమానస్ ప్రాజెక్ట్ మేనేజర్**

మానసిక ఒత్తిడితో ఉన్నవారు టెలిమానస్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు తీసుకోవాలని టెలిమానస్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బెంగుళూరు ప్రాజెక్ట్ మేనేజర్ అర్చన కార్తీక్ సూచించారు. డిప్రెషన్, కుటుంబ సమస్యలు, చదువులో ఒత్తిడి, ఆత్మహత్యల గురించిన ఆలోచనలు, మాదకద్రవ్యాలకు వ్యసనపరులుగా మారినవారు, జ్ఞానపశక్తి సమస్యలు, ఆర్థిక ఒత్తిడి, నిద్రలేమి, పరీక్షల ఒత్తిడితో బాధపడుతున్న వారు ..ఇలా అనేక రకాలుగా మానసిక ఒత్తిడిలో ఉన్నవారి నుంచి హెల్ప్‌లైన్‌కు ఎక్కువగా కాల్స్ వస్తున్నట్లు ఆమె తెలిపారు. సమాజంలో మానసిక వ్యాధుల పట్ల అవగాహన మరింత పెరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. సమాజంలో వివక్షతో పాటు అవగాహన లేమి కారణంగా మానసిక వైద్యుల వద్దకు వెళ్లడం లేదని చెప్పారు. గోప్యతను కోరుకుంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలనుకునే వారికి టెలిమానస్ ఊరటనిస్తుందని తెలిపారు.

**వీడియో కన్సల్టేషన్ విస్తరణ : ప్రొఫెసర్ టి.కె.శ్రీకాంత్**

మూడేండ్ల ప్రస్థానంలో టెలిమానస్ సేవలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని గుర్తించినట్టు బెంగుళూరు ట్రిబుల్ ఐటీ ఈ–హెల్త్ రీసెర్చ్ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.కె.శ్రీకాంత్ తెలిపారు. కాల్స్ చేస్తున్న వారిలో మానసిక ఆరోగ్య సమస్యలు ప్రాథమిక స్థాయిలో ఉన్నవారితో పాటు తీవ్రమైన స్థితికి చేరిన వారుంటున్నారు. తీవ్రమైన సమస్యలున్నవారికి వీడియో కన్సల్టేషన్ అవసరమని తెలిపారు. వీరి కోసం పైలెట్ ప్రాజెక్టుగా కర్ణాటక, తమిళనాడు, జమ్ముకాశ్మీర్‌లో వీడియో కౌన్సిలింగ్ సేవలను ప్రారంభించామన్నారు. ఒక్కో కేంద్రంలో ఒక్కో షిఫ్టులో నలుగురు ఉంటారనీ, ఈ సేవలో వైద్యులు, ఎనిమిది మంది కౌన్సెలర్లు సేవలందిస్తారని చెప్పారు.

**చికిత్సపై చిన్నచూపు**

సమాజంలో వివక్షకు, చిన్నచూపునకు గురవుతామనే భయంతో చాలామంది సకాలంలో మానసిక వైద్యుని వద్దకు వెళ్లి చికిత్స తీసుకునేందుకు నిరాకరి స్తుంటారు. సిగ్గు, బిడియంతో ప్రాథమిక దశలో మానసిక ఒత్తిడిని దాచు కోవడంతో రోగ తీవ్రత పెరుగుతుంది.

**టెలిమానస్..ఆత్మీయతకు భరోసా**

టెలిమానస్%ూ% మానసిక రోగుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్. క్షణికావేశంలో మనసు కఠిన నిర్ణయాలతో ఆధీనం తప్పినప్పుడు, దాన్ని నిరోధిస్తూ, అవసర మైన మానసిక స్థైర్యాన్ని, బతుకుపై భరోసాను కల్పించే టెలిఫోన్ కౌన్సిలింగ్ సెంటర్. మారిన జీవనశైలి, వేగవంతమైన జీవితం, ఆర్థిక స్థితిగతులు, పెరుగుతున్న కోరికలు, స్వార్థం, మానవ సంబంధాల విచ్ఛిన్నం, మనోవికారం వంటి రుగ్మతలు శారీరక ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తూ, మానవ వనరులను నిర్వీర్యం చేస్తున్నాయి. పైకి సంపూర్ణ ఆరోగ్యంగా కనిపించే వారు సైతం మానసిక రోగులుగా మారుతూ చికిత్స కోసం ఎదురు చూస్తుంటారు.

**రిస్క్ గ్రూప్**

పేదరికం, సామాజికంగా, ఆర్థికంగా వెనుక బాటు, శారీరక వికలాంగులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర పునరావాస కేంద్రాల్లో ఉంటున్న పిల్లలు, మహిళలు, అనాథలు, ప్రకృతి, మానవ తప్పిదాల ప్రమాదాల బాధితులు, మానవ అక్రమ రవాణాకు గురైన వారితో పాటు జీవనోపాధి కోసం ఉన్నపళం గా తప్పనిసరై వలసలు వెళ్లే వారిని రిస్క్ గ్రూప్‌గా గుర్తించారు. వారి మానసిక ఆరో గ్యం కోసం ప్రత్యేకంగా పెట్టాలని సూచించారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై.. కేటీఆర్ కౌంటర్

కానీ దర్యాప్తుకు మాత్రం ఇప్పటివరకు ఆదేశించలేదు. ఎందుకు?" అని సూటిగా ప్రశ్నించారు. అదే సమయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చి సీఎం రేవంత్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేయడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంగా చర్యలు తీసుకోవడంలో విఫలమవడం పై విరుచుకుపడ్డారు. "పట్టపగలే ప్రజల సొమ్మును లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్నట్టు మీరు చెబుతున్నారంటే, ఆ అక్రమాలను అడ్డుకునే బాధ్యత కేంద్రానికి లేదు అనుకోవాలా? మాటలకే పరిమితం కాక, చర్యలెందుకు ఉండవు?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.

**కాళేశ్వరంపై బురదజల్లడం దురదృష్టకరం**

కాళేశ్వరం నిర్మాణంపై బురద జల్లడం దురదృష్టకరమని, అదే ప్రాజెక్టు వల్లే తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్ వన్ గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. "ఇది రైతుల కృషి, నీటి పరిపాలన విజయానికి నిదర్శనం. దీనిపై విమర్శలు చేసేవాళ్లు రైతులను అవమానించడమే" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోవడం దారుణమని కేటీఆర్ ఆరోపించారు. ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి విద్యా సంస్థలు మంజూరు చేయకుండా అన్యాయంగా ప్రవర్తిస్తున్న కేంద్రాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.

**పసుపు బోర్డుపై హై డ్రామా..**

పసుపు బోర్డు విషయంలో కేంద్రం తీరుపైనా ఆయన మండిపడ్డారు. "ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా.. పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి ? కనీసం సొంత భవనం కూడా కట్టకుండా.. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ గారు నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా ?" అని ప్రశ్నించారు.

అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా?.. ఈ జనవరి 14న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్ గా పసుపు బోర్డును ప్రారంభించేశారు. మరోసారి మీరు ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రయోజనమేంటి ?

**బనకచర్ల పేరుతో గోదావరి హక్కులపై దాడి..**

ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం పేరుతో చేపట్టి, గోదావరిపై తెలంగాణ హక్కులను కాలరాయడం తగదన్నారు. విభజన చట్టం ప్రకారం బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని, హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేయడాన్ని తెలంగాణ ప్రజలపై ద్రోహంగా అభివర్ణించారు.

**కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ.. ఉపాధికి పెను ముప్పు**

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ప్రైవేటీకరణకు దారితీసే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ యువతకు భరోసా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. "ప్రాజెక్ట్ పెడుతున్నాం అని చెప్పి, నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకు అప్పగించాలంటే, అది ఉపాధికి భరోసా కాదు.. మోసం," అని విమర్శించారు.

"కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచే బీజేపీ తెలంగాణ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని%ూ% ఇది నాలుగు కోట్ల ప్రజలకు తెలుసు. అటువంటి పార్టీ ఈ రాష్ట్రంలో ఎప్పటికీ అధికారంలోకి రావడం లేదు.. రాలేదు కూడా," అంటూ కేటీఆర్ ఆగ్రహం వెల్లగక్కారు.

# పసుపు బోర్డు ఏర్పాటులో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించారు




**ప్రొటోకాల్ పాటించకుండా ముచ్చటగా మూడుసార్లు ప్రారంభం**
**మాజీ మంత్రి ,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పసుపు బోర్డు ఏర్పాటులో భిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రొటొకాల్ పాటించకుండా ముచ్చటగా మూడుసార్లు పసుపు బోర్డును ప్రారంభించి మురుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆదివారం నిజమాబాద్ జిల్లా కేంద్రంలో అమిత్ షా ప్రోగ్రాం చూస్తే సినిమాలో తనికెళ్ళ భరణి చెప్పే కవిత్వం లాగా మా చెల్లికి పెళ్లి. జరగాలి మళ్ళీ మళ్ళీ అన్నటు ఉందని, ఇంతకు ముందే ప్రారంభించిన పసుపు బోర్డ్ తాత్కాలిక కార్యాలయం ను మరొక బిల్డింగ్ లోకి మార్చి హోంమంత్రి అమిత్ షాతో మళ్ళీ ప్రారంభిస్తుంటే జిల్లా పసుపు రైతులు నవ్వుకుంటున్నారని అన్నారు. పసుపు రైతులకు కావాల్సింది తాత్కాలిక కార్యాలయాలు మళ్ళీ మళ్ళీ ప్రారంభిస్తూ ఏమార్చడం కాదని, ఆరుగాలం కష్టపడి నిష్టతో పండించిన పసుపు పంట కు మద్దతు ధర రావాలి.ఇవ్వాలా అమిత్ షా ప్రసంగంలో రాజకీయ అంశాలు తప్ప మద్దతు ధర విషయం,బోర్డు కు నిధుల విషయం,శాశ్వత భవన విషయం ఏమి లేవు. ఇట్లా మొదటి నుండి పసుపు రైతులను మాయ మాటలతో మోసం చేస్తూనే ఉందని అన్నారు. జాతీయ పసుపు బోర్డు కోసం,పసుపుకు మద్దతు ధర కోసం నిజామాబాద్ రైతులు దాదాపు నాలుగు దశాబ్దాలుగా పోరాటం చేశారని, తన తండ్రి స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి, కోటపాటి నరసింహ నాయుడు పోరాటంతో రైతులు జాగృతం అయ్యారని ఆయన గుర్తు చేశారు. 2014 నుండి 18 వరకు మాజీ ఎంపి కవిత, ఎమ్మెల్యేలుగా మేము పోరాటం చేసిన కేంద్ర ప్రభుత్వం సహకరించలేదని, 2019 ఎన్నికల సమయంలో తనను గెలిపిస్తే 5 రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, పసుపుకు, ఎర్రజొన్న కు మద్దతు ధర ఇస్తామని బాండ్ పేపర్ రాసి బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చి గెలిచాడని అన్నారు. 2022లో పసుపు బోర్డు బదులు సుగంధ ద్రవ్యాల బోర్డు ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని రైతులు వ్యతిరేకించారు. రాజకీయంగా బిజెపి కి ఇబ్బంది అవుతది అని. హామీ ఇచ్చిన 5 సంవత్సరాల తర్వాత మళ్ళీ ఓట్ల కోసం 2023 అక్టోబర్లో తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంలో మహబూబ్ నగర్ లో జరిగిన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు.సంవత్సర కాలం ప్రకటనలకు పరిమితమైనారు. చివరికి 2025 జనవరి 14న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పసుపు బోర్డును మొదటి సారి ప్రారంభించారు. బీజేపీ నాయకుడు పల్లె గంగారెడ్డిని చైర్మన్గా నియమించారు. అప్పటికే కిరాయి భవనంలోనే కొనసాగుతున్న స్పైసెస్ బోర్డు ఎక్స్టెన్షన్ కార్యాలయాన్ని తాత్కాలిక జాతీయ పసుపు బోర్డు కార్యాలయంగా మార్చారు. కానీ 2025 మార్చి కేంద్ర బడ్జెట్లో రబ్బర్ బోర్డు, స్పైసెస్ బోర్డు వంటి ఇతర బోర్డులకు నిధులు కేటాయించినట్లు నిజామాబాద్ పసుపుబోర్డ్ కు నిధులు కేటాయించలేదని, నిధులు లేకుండా, ఈ బోర్డు రైతులకు ఏం చేస్తుందని అన్నారు. సంస్థల ఎన్నికలు వస్తున్నందున ఉన్నట్టుండి పసుపుబోర్డు ప్రారంభోత్సవానికి మళ్లీ బీజేపి తెర తీసి మళ్ళీ ఒక డ్రామా ఆడింది. ఆదివారం అమిత్ షా తాత్కాలిక కార్యాలయాన్ని మళ్ళీ రెండోసారి అధికారికంగా ప్రారంభించారనిఅన్నారు. కానీ పార్లమెంట్ లో పసుపు బోర్డ్ పై ప్రవేట్ బిల్ పెట్టిన సురేష్ రెడ్డిని ఎవ్వరు పిలవలేదని, ఎదో నామమాత్రంగా నిన్న రాత్రి కార్డు పంపించారని అన్నారు. 2వ తాత్కాలిక కార్యాలయం కూడా బీఆర్ఎస హయాంలో కెసిఆర్ నిర్మించిన రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయమే బోర్డుకు ధిక్కయిందని, దాన్నే అద్దె ప్రాతిపదికన కిరాయి తీసుకొని ఉపయోగించడం బీజేపీ చేతకానితనానికి నిదర్శనమనిఅన్నారు. 15000 క్వింటాలుకు మద్దతు ధర ఇచ్చి పసుపు బోర్డే నేరుగా రైతుల నుండి కొనుగోలు చేయాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నానని అన్నారు. అలాగే ఇటీవల మీడియా ముసుగులో తమ నాయకులైన కేసీఆర్, కేటిఆర్,హరీష్ రావు లపై వ్యక్తిగతంగా ఇష్టమున్నట్టు వ్యాఖ్యలు చేశారని వారి అభిమానులు ఉరుకోరని, వారి అభిమానులైనటువంటి కార్యకర్తలకు,ప్రజలకు చట్టాల గురించి ఎక్కువగా తెలియదని, వారి కోపానికి మీరే బాద్యులౌతారు తప్ప తాము కాదని, వారు తిరగబడే ప్రమాదముందని అన్నారు. మీడియా ముసుగులోఎవరైనా తమ పరిధులు దాటితే తాము కూడా పరిధులు దాటవలిసి వస్తదని, ఆ సెక్షన్ ఆఫ్ మీడియాకు పార్టీ తరపున కూడా హెచ్చరిస్తున్నానని వేముల అన్నారు.

# పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జాటోత్ ప్రేమ్ సింగ్,ఎన్వి రాకేష్



అక్షర విజేత ఖమ్మం::

ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ జూన్ 28న ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కౌన్సిల్లో నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. వీరిచేత సంఘం కార్యదర్శి వి అజయ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ ప్రేమ్ సింగ్ రాంక్య తండా రఘునాధపాలెం మండలం, ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ కామేపల్లి మండలం,ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణి కృష్ణ,ఖమ్మం బల్లేపల్లి, సంగం అరుణ్ కుమార్ సత్తుపల్లి మండలం,సహాయ కార్యదర్శులు జిక్కుల భరత్ ఖమ్మం బల్లేపల్లి, రాపోలు కృష్ణ ఎల్లన్న నగర్ కొణిజర్ల మండలం,కోశాధికారి తోట రమేష్ కాశిరాజుగూడెం రూరల్ మండలంసభ్యులుగా ఇస్లావత్ రమేష్ రాంక్య తండా రఘునాద పాలెం మండలం,మక్కా రవీందర్,గోడ్డెటి అశోక్ ఖమ్మం నగరం, మామిడాల వెంకటేష్ పోలిశెట్టి గూడెం,మాలాది వెంకటేష్ కాశిరాజు గూడెం,మాలాది చిన్న ఉపేందర్ కాశిరాజు గూడెం రూరల్ మండలం,కొత్త రమేష్ పొన్నెకల్ ఖమ్మం రూరల్ మండలం, పరికపల్లి మధు తిరుమలాయపాలెం మండలం నుండి ఎన్నికైనారు.జూలై 27న హైదరాబాద్ లో జరిగే పి వై ఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమసింగ్, ఎన్ వి రాకేష్ పిలుపు నిచ్చారు. ఈ కౌన్సిల్ లో యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రైవేట్,కార్పొరేట్ హాస్పటల్లో అధిక ఫీజులను అరికట్టాలని ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలుపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని యువకులకు గ్రంధాలయాలను నెలకొల్పాలని యువజనుల సమస్యలపై భవిష్యత్ ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.

# ప్రేమను పంచగలిగే కవి యరకల

## యాదయ్య స్వచ్ఛమైన కవి ప్రముఖ కవి నందిని సిధారెడ్డి



అక్షర విజేత పటాన్చెరువు

ఏ వ్యక్తినైనా అమితమైన ప్రేమను పంచగలిగే గొప్ప కవి యరుకల యాదయ్య అని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తెలిపారు. ఆదివారం రామచంద్రాపురం పరిధిలోని మల్లికార్జు ననగర్ సంక్షేమ భవనంలో యరకల యాదయ్య రచించిన నాలుగో కవితా సంపుటి 'నీటి అద్దం' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కవులందరినీ ఒకే స్థాయిలో గౌరవించే వ్యక్తి యాదయ్య అని కొనియాడారు. కవి అంటే కవిత్వం ద్వారా లోకానికి ప్రేమను అందిం చాలని, ఆ పని చేయడంలో యాదయ్య ముందుంటాడని తెలిపారు. యాదయ్య నిజాయతీగా ఉంటాడు.. ఆయనో స్వచ్ఛమైన కవి అని సిధారెడ్డి ప్రకటించారు. మనిషి మొదట ప్రేమను, మంచి హృదయాన్ని కలిగి ఉండాలని చెప్పారు. కండ్లు ఉండాల్సిన చోట ఉంటేనే చూడాల్సి నవి చూస్తాయని, అప్పుడు మంచి కవిత్వం వస్తుందని పేర్కొన్నారు. మనిషిని చూడని కండ్లతో మాకేం పని అంటూ సిధారెడ్డి చమత్కరించారు. యాదయ్య నిరాడంబరంగా, నిక్కచ్చిగా ఉంటారన్నారు. ఒకరి నుంచి ప్రయోజ నం పొందడం కోసమో, ఒకరి నుంచి మెప్పు పొందడం కోసమో చాలామంది తమ అభిప్రాయాలను ఈజీగా మార్చుకుంటారని, కానీ.. యాదయ్య మాత్రం నమ్మిన విలువలకు కట్టుబడి నిజాయితీగా, నిబద్ధతతో ఉంటూ దేనికోసం రాజీపడబోరని పేర్కొన్నారు.పుస్తకావిష్కరణ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, జంట నగరాల అధ్యక్షులు కందుకూరి శ్రీరాములు, తెరసం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, బెల్లంకొండ సంపత్ కుమార్, పొట్టబత్తుల యాదగిరి, పాలకుర్ల లింగస్వామి, వంగరి సతీష్ కుమార్, పాలపాటి రఘురామిరెడ్డి, మన్నె విఠల్, ఉషారాణి, కందాళై రాఘవాచార్య, పలువురు కవులు, కార్మికులు, కాలనీ వాసులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం నూతన ఆలయ కమిటీ ఎన్నిక

## ఆలయ కమిటీ నూతన అధ్యక్షులుగా మయిని ఆనందప్ప.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

వీరశైవ లింగాయత్ సెంట్రల్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా దేవాలయ నూతన కమిటీ ఆలయ కమిటీ చైర్మన్ అధ్యక్షతన శెట్టి శివకుమార్ లింగాయత్ ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా మయిని ఆనందప్ప, ప్రధాన కార్యదర్శి పట్నంశెట్టి విశ్వనాథ్, ఉపాధ్యక్షులు అప్పగిరి తిరుమల్, ముత్యాల అనిల్ మయిని రమేష్, కోశాధికారి మాడపతి పవన్, కార్యక్రమ నిర్వాహక కార్యదర్శి ముత్యాల మహేందర్, కార్యదర్శి బౌరిశెట్టి భద్రప్ప, కర్రె గిరిధర్, బీకెళ్లే రవి, మయిని చంద్రకాంత్, ఆకుల సంతోష్ ముఖ్య సలహాదారులు నెల్లి శివకుమార్, కర్రె ప్రభు, తరణి మఠం చండీశ్వర్ సలహాదారులు గుండ్ల మహేష్, కర్రె సిద్ధప్పచికటిమల్ల బాల్ రాజ్, ఎడ్ల నగేష్ శెట్టి యదప్ప, కార్యక్రమ సంయుక్త కార్యదర్శులు జి.ఫణి కుమార్, ఆర్.వినోద్, గుండ్ల కిషోర్, మయిని అమర్నాథ్ చికటిమల్ల శంకర్, చికటిమల్ల భాను జక్క వీరేశ్, పొగాకు రమేష్, కమిటీ సభ్యులు వాలే శెట్టి శ్రీకాంత్, మయిని విజయ్, జె.శ్యామలాల్బొగ్గుల రమేష్, ఎం.విక్రమ్, జక్క సంపత్, రుద్రంకి రాజ్ కుమార్ ఎన్నికయ్యారు.




# చదువుల తల్లికి ఆర్థిక చేయూత





## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

అక్షర విజేత ఖమ్మం::-

ఆర్థిక భాధలతో డాక్టర్ చదువు మానేసే పరిస్థితిలో ఉన్న శ్రీదివ్య.దంత వైద్య నిపుణురాలు చదువుకు పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని మాట ఇచ్చినఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.మంత్రి పొంగులేటి కార్యాలయం ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా 40,000 నగదు అందజేత.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ నివాసి అయినా పిట్టంపల్లి శ్రీ దివ్య లక్ష్మీ డాక్టర్ కావాలనే లక్ష్యం తో బాగా చదువుకుంది. అనుకున్నట్టుగానే తన లక్ష్య సాధనతో తను కలలు కన్న డాక్టర్ సీటును సంపాదించి హైదరాబాద్, ఘాట్ కేసర్ లోని పనేనియా ఇన్స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ లో దంత వైద్య విభాగంలో సీట్ వచ్చింది.దంత వైద్య నిపుణురాలుగా విద్యానభ్యసిస్తున్న శ్రీ దివ్యకు తల్లి ఇటీవలే మరణించింది, తండ్రి రాపిడో నడుపుతూ కూతురిని ఎలాగైనా డాక్టర్ చేయాలనీ కష్టపడుతున్నారు. తనకు ఉన్నా ఒక అన్న, శ్రీ దివ్య ట్యూషన్ చెబుతూ బి డీ ఎస్ సెకండ్ ఇయర్ వరకు కష్ట పడి చదువు చదివించారు. ప్రస్తుతం శ్రీ దివ్య మూడవ సంవత్సరం వైద్య విద్యకు ఖర్చులు బాగా అవటం వలన చదువు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆమె చదువు పూర్తి అయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటాను అంటూ... ప్రతీ సంవత్సరం అయ్యే 80,000 వేల రూపాయలను తాను కాలేజీ కి కడతాను అని మాట ఇచ్చారు. చదువు తరువాత ఉండే ఇంటర్నషిప్ కోసం అయ్యే ఖర్చు కూడా తానే బరిస్తాను అని చెప్పారు. చెప్పటమే కాకుండా ఈ రోజు శ్రీ దివ్య కు తక్షణ సహాయం గా 40,000 వేల రూపాయలు నగదును మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆమెకు అందజేశారు.అర్ధంతరంగా చదువు మానేసే వైద్య విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పించిన భూక్యా సురేష్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు అభినందించారు.ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ సహాయం అందించే గుణం ఉన్నా సురేష్ నాయక్ కు పలువురు అభినందనలు తెలుపుతూన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, పి ర్ టీ యూ తెలంగాణ ఖమ్మం, భద్రాద్రి డిస్ట్రిక్ట్,ఇంచార్జి లు కొమ్మినేని.అనిల్ కుమార్,జావేద్,చేతన ఫౌండేషన్ ముత్తినేని. సురేష్, సంగయ్య, శేషి రెడ్డి,నాగయ్య,అబ్దుల్,కృష్ణ, వెంకటేష్,వెంకటరమణనవీన్ మరియు మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీదేవిగా వనదుర్గాదేవి

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల వనదుర్గాదేవి కి ఘనంగా బోనాలు

అక్షరవిజేత,పాపన్నపేట

తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయానికి ఆదివారం రోజు భక్తులు పోటెత్తారు. శాకాంబరీదేవిగా వనదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం,

గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా అత్యంత సుందరంగా వివిధ రకాల కూరగాయలతో శాకాంబరీదేవిగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్,పవన్ శర్మ తదితర అర్చకులు విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.డప్పుచప్పులు... బోనాలఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు,

నిమ్మకాయలు,స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.



బంగారు వనదుర్గాదేవి అమ్మవారు

# ఏడుపాయల్లో ఇన్నోవా కారు బోల్తా ఒకరు మృతి

## ముగ్గురికి స్వల్ప గాయాలు

అక్షరవిజేత,పాపన్నపేట

కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఓ మైనర్ యువతి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...హైద్రాబాద్ లోని బేగంపేటకు చెందిన కొత్తూరి ప్రతిమా(17) ఇంటర్ పూర్తి చేసింది.గత కొంతకాలంగా ఫతేనగర్ ప్రాంతానికి చెందిన గొల్ల చింటూ (17)అనే మైనర్ యువకుడు ప్రతిమను ప్రేమిస్తున్నానని వేధిస్తున్నాడు.ఈ విషయంలో ఇది వరకు రెండు మూడుసార్లు ప్రతిమ కుటుంబీకులు అతన్ని మందలించారు.అయినా తీరు మారలేదు.ఈ క్రమంలో శనివారం ప్రతిమ ఇంట్లో వారికి చెప్పకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్లింది.చింటూతో పాటు అతని స్నేహితులు మనోహర్, శివకుమార్ లు కలిసి శనివారం రాత్రి ఏడుపాయలకు ఇన్నోవా కారులో బయలుదేరారు.చింటూ కారు నడుపుతుండగా ప్రతిమతో పాటు మిగిలిన వారు వెనక కూర్చున్నారు.రాత్రి సమయంలో ఏడుపాయలకు చేరుకున్నారు.

అర్ధరాత్రి 2గంటల సమయంలో ఆకలి వేస్తుందని భోజనం చేయడానికి పోతంశెట్టిపల్లి వైపు వెళ్తుండగా బస్టాండు సమీపంలోకి రాగానే కారు అతివేగంతో డివైడర్ ను ఢీ కొట్టడంతో పల్టీలు కొట్టి బోల్తా పడింది.అటుగా వెళ్లిన వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108లో ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి ప్రతిమ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.చింటూ, మనోహర్, శివకుమార్ లకు స్వల్పగాయాలయ్యాయి.ఇంట్లో తెలియకుండా తన కూతురిని తీసుకువచ్చి ఆమె మృతికి కారణమైన మైనర్ గొల్ల చింటూపై చర్యలు తీసుకోవాలని ప్రతిమ తండ్రి అంజయ్య ఫిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వివరించారు.





# కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటేల్ గూడ బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం..**
**అతి త్వరలో కోటి రూపాయల సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి నిర్మాణాల పూర్తి..**





అక్షర విజేత పటాన్చెరువు

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఉదయం ఎమెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల ప్రజల కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలనీలో గుడి, మసీదు, చర్చి నిర్మాణ ల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 20 కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని.. మిగిలిన కాలనీల ప్రజల కోసం త్వరలోనే పైపులై నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. .

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ.. ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని.. వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర రెడ్డి, మల్లేష్, మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న "కాట"

అక్షర విజేత పటాన్చెరు

పటాన్చెరువు నియోజకవర్గంలోని పటేల్గూడ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కమ్యూనిటీ అభివృద్ధికి ఇలాంటి వసతులు ఎంతో అవసరం. ప్రజలు కలసిమెలసి ఉండేందుకు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ నివాసితులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రఘునందన్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



అక్షర విజేత పటాన్చెరు

ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.

# "చేతులు మట్టిలో - హృదయం భారత దేశంతో"

## సీఐఓ దేశవ్యాప్తంగా ఉద్యమం



అక్షర విజేత ఖమ్మం:-

చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ( సిఐఓ) దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక పర్యావరణ ఉద్యమాన్ని ప్రారంభించింది. దీని పేరు "చేతులు మట్టిలో హృదయం భారతదేశంతో". ఈ ఉద్యమం కింద 2025 జూన్ 25 నుంచి జూలై 26 వరకు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది పిల్లలతో 10 లక్షల చెట్లు నాటించి వాటిని సంరక్షించడం సిఐఓ లక్ష్యంగా పెట్టుకుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు . జమాఅతె ఇస్లామి హింద్ స్థానిక కార్యాలయంలో పిల్లలతో కలిసి ఉద్యమ లోగో మరియు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇస్లామిక్ విలువల ఆధారంగా పిల్లల సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకున్న జాతీయ సంస్థ అయిన సిఐఓ , ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత వంటి విలువలు బాల్యంలోనే అలవడాలి అని విశ్వసిస్తుంది. చెట్లు నాటడం ద్వారా పిల్లల్లో దేశభక్తి, పర్యావరణ భద్రత, సేవా భావం పెరుగుతాయని ఈ ఉద్యమం నమ్ముతుంది. ఈ ఉద్యమం వెనుక ఉన్న ఆలోచన స్పష్టంగా ఉంది %-% భూమి వేడెక్కుతోంది, వృక్షావృక్షాలు తగ్గిపోతు న్నాయి, గాలి నాణ్యత దిగజారుతోంది. వనాలు మాయమవుతుండటం వలన వాతావరణ మార్పులకు మన రక్షణ తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల్లో పిల్లలు మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించగలరని సిఐఓ నమ్ముతుంది. చెట్టు నాటినప్పుడు అది పిల్లలకు జీవితాంతం బాధ్యత, ప్రేమ, సహనతను నేర్పే ఒక గొప్ప పాఠమవుతుంది. ఈ ఉద్యమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పిల్లలు తమ పాఠశాలలు, మదర్సాలు, మసీదులు, పార్కులు మరియు ఇంటి ముందు చెట్లు నాటనున్నారు. ప్రతీ చిన్నారి తన చెట్టుకు ఒక పేరు పెట్టి, దానిని స్నేహితులాగా సంరక్షించేందుకు ప్రోత్సహించబడతాడు అన్నారు ఈ ఉద్యమానికి మద్దతుగా గ్రీన్ ప్లెడ్జ్, శు క్రవారం నాడు ప్రసంగం ద్వారా ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించును , కళా పోటీలు, కవితల పోటీలు, స్టోరీ టెల్లింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పిల్లలు తమ ప్రయత్నాలను వీడియోలు, రీల్స్ రూపంలో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తాము. ఈ ఉద్యమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సిఐఓ ప్రభుత్వ విభాగాలతో కలిసి పని చేస్తోంది. ఆరోగ్యవంతమైన మొక్కల్ని ఉచితంగా అందించడం, నాటేందుకు స్థలాలు గుర్తించటం, మొక్కల రకాలు మరియు జంతు జీవంపై విద్యా వనరులు అందించడం, మొక్కల సంరక్షణకు అవసరమైన సహకారం ఇవ్వడం వంటి అంశాల్లో భాగస్వామ్యం చేసుకుంటోంది. పిల్లల ఉత్సాహాన్ని పెంచేందుకు, ఈ ఉద్యమంలో భాగంగా కొన్ని స్ఫూర్తిదాయక నినాదాలు ప్రకటించబడ్డాయని అన్నారు.

**"ప్రతి చిన్నారి చెట్టు నాటితే - పచ్చదనంతో ప్రపంచం వికసిస్తుంది!"**

**"ఒక ఆకుతో నవ్వండి - ప్రతి రోజు పచ్చదనంతో నిండిపోతుంది!"**

**చెట్టు నాటండి - భూమిని రక్షించండి - గర్వంగా జీవించండి!**

చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ అందరిని - విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు మరియు మతపరమైన నాయకులని ఈ ఉద్యమంలో పాల్గొని మీరు కూడా "ట్రీ హీరో" మరియు "గ్రీన్ చాంపియన్" గా మారండని విజ్ఞప్తి చేస్తామని అన్నారు

జిల్లా వ్యాప్తంగా మీడియా సంస్థలు, విద్యా సంస్థలు, పౌరసంఘాలు మరియు పర్యావరణ కార్యకర్తలు ఈ ఉద్యమానికి తోడ్పాటు అందించాలని సిఐఓ కోరుతోంది. ఒక్కో చిన్నారి ఒక్క చెట్టు నాటినా 10 లక్షల చెట్లు దేశాన్ని పచ్చగా మార్చగలవు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సిఐఓ) అనేది చిన్నారుల కోసం, చిన్నారుల ద్వారా, పెద్దల పర్యవేక్షణతో నడిచే జాతీయ స్థాయి సంస్థ. ఇది ఇస్లామిక్ విలువల ఆధారంగా పిల్లల్లో మంచి నైతికత, విద్యా శ్రేష్టత, సామాజిక చైతన్యం మరియు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి , ఈస్ట్ అధ్యక్షురాలు ఫైజా ఇరమ్ , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా , సభ్యులు సమీనా కౌసర్, జహిరా , నస్రీన్ , నసీమున్నిసా , అబిదా సల్మా , అఫ్రోజ్, హజిరా, నూరీ అఫ్ష ,షాజియా, సబిహే , ఫర్జానా, సీమా , ఫాతిమా, సీమ అతహర్, సల్మ అఫ్ రోజ్, నూర్జహన్, షభానా మరియు మహిళలలు, పిల్లలు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఆఫీస్పై దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల ర్యాలీ



అక్షర విజేత పటాన్చెరు

మహా న్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,మండల స్థాయి రిపోర్టర్లు ర్యాలీ నిర్వహించి సంఘీభావంగా తెలిపారు. ఈ ఘటనపై నిరసనగా వారు అంబేద్కర్ విగ్రహా%శీ% వద్ద నిరసన తెలిపి,ర్యాలీ నిర్వహించి, డీఎస్పీకి వినతిపత్రాన్ని సమర్పించారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ జరగుతున్న ఈ తరహా దాడులు పునరావృతం కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇకపై మీడియా ప్రతినిధులపై ఎవరైనా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని,పోలీసు అధికారులను కోరారు. జర్నలిజం అనేది సమాజానికి సేవ చేసే ఒక అత్యంత కీలకమైన వృత్తి. ప్రజలకు అవగాహన కల్పించడం, నిజాన్ని వెలికి తీసి నివేదించడం,ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తున్న మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంపై దెబ్బ తీయడమేనని వారు అన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం సక్సెస్



అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ లోని ఆర్కే సి ఓ ఏ క్లబ్ లో జరిగిన సీనియర్ జర్నలిస్టు మునీర్ అన్న మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం సక్సెస్ ఫుల్ గా జరిగింది. క్యాతనపల్లి మున్సిపల్ రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరం కరీంనగర్ లో ని రెనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మంచిర్యాలలోని మెడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ సహకారంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఎస్సై రాజశేఖర్, అతిథులుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ సందాని,గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ , మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్ కుమార్ స్వామి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అబ్బాస్, మాజీ ఎంపిటిసిలు పుల్లూరు కళ్యాణ్, గోపు రాజం, మాజీ కౌన్సిలర్ పర్వత విజయ హాజరై రిబ్బన్ కట్ చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వైద్య శిబిరంలో క్యాతనపల్లి మున్సిపల్ ఏరియాలోని ప్రజలు సుమారుగా 1050 వరకు వివిధ పరీక్షలు నిర్వహించుకొని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుకున్నారు. ఈ క్యాంపులో రక్త పరీక్షలు, బిపి, ఈసీజీ, టుడి ఈకో పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్, చెస్ట్ ఫిజీషియన్, కార్డియాలజీ, న్యూరాలజీ, జనరల్ సర్జన్, ఈ ఎన్ టి, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహకుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ మునీర్ అన్న పేరు చిరస్థాయిగా ఉండాలని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్సై రాజశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ అజిజ్, టీబిజికేస్ అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య సీనియర్ జర్నలిస్టు మునీర్ అన్న గురించి అతను ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వైద్య శిబిరం ముగిసిన అనంతరం పాల్గొన్న డాక్టర్లకు, మెడికల్ సిబ్బందికి, సహకరించిన అందరికీ మునీర్ సోదరుడు అడ్వకేట్ సంధాని, స్నేహితుడు యాదిరెడ్డి, అబ్బాస్ ల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరగగా 1050 మంది క్యాంపుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, రామ్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.




## బండారు వెంకయ్య విగ్రహం ఆవిష్కరించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అక్షర విజేత నేలకొండపల్లి:

నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు బండారు వీరబాబు తండ్రి కీర్తిశేషులు బండారు వెంకయ్య ప్రథమ వర్ధంతిసందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్యఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, డిసిసిబి డైరెక్టర్లు నాగు బండి శ్రీనివాసరావు, ఇంటూరి శేఖర్, కోట సైదా రెడ్డి, నరసింహారావు మరియు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర విజేత,గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1996–1997 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి పదవ తరగతి లో విద్యనుబోధించినఉపాధ్యాయులు, విద్యార్థులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ తమ గత స్మృతులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకున్నారు. విద్యార్థులతో ఉపాధ్యాయులకు ఉన్న జ్ఞాపకాలను, విద్యార్థులకు ఉపాధ్యాయులతో ఉన్న జ్ఞాపకాలను,ఒకరికొకరు పంచుకోవడం జరిగింది. 28 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా ఒక్క చోట చేరి కలుసుకోవడంతో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పండుగ వాతావ రణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సునీత, సంధ్య ,అనిత, నిర్మల, జ్యోతి,సంధ్య, కవిత, నిర్మల, సదానందం, కమలాకర్, వెంకన్న, మొగిలి, రవిరాజా, శంకర్, రమేష్,రాజుకుమార్,రవి,శశిధర్,సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు మాట తప్పారు, లబ్ధిదారులు గృహప్రవేశం చేశాము

**డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ది దారులు.**
**పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేస్తాం**
**15 రోజు గడువు ఇవ్వండి.. ఆర్.ఐ.రమేష్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

అధికారులు మాట తప్పడం వల్లనే నేడు మేము ఇళ్లలోకి వెళ్ళడం జరిగిందని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి గ్రామాల్లో ఇంటింటికి సర్వే చేసి, డ్రా పద్ధతిలో తహాశీల్దార్ సమక్షంలో నోముల, మంచాల, లింగం పల్లి గ్రామాలకు చెందిన వారిని ఎంపిక చేయడం జరిగిందని, బ్లాక్ నెంబర్స్ వేసి ఇంటి నంబర్స్ కూడ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ లబ్ధిదారులను ఎంపిక చేసి రెండు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు మాకు ప్రిసైడింగ్ లు ఇవ్వలేదని, గృహ ప్రవేశం కుడచేయించలేదని అన్నారు. ముఖ్యంగా మేము కొంత మందిమీ కిరాయి ఇండ్లలో ఉంటూ నెలకు 5,000/– వేల రూపాయల చొప్పున చెల్లించి దుర్భర జీవనం గడుపుతున్నామని, మరికొందరు రేకుల ఇండ్లు, పెంకుటిల్లలో ఉంటున్నాం అని అన్నారు. అవి కూలి పోయే దశలో ఉన్నాయని కావున గత మూడు నెలల నుండి తహాశీల్దార్, ఆర్.డి.ఓ కలెక్టర్ లకు పలు మార్లు వినతి ఇవ్వడం జరిగిందని కానీ స్పందన లేదని అన్నారు. గత 15 రోజుల క్రితం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని, ఆ సందర్భంగా తహాశీల్దార్ వచ్చి 23 వ తేదీన పట్టా సర్టిఫికెట్లు తో పాటు గృహ ప్రవేశం చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ ఈ రోజు వరకు ఇంకా పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని, గృహ ప్రవేశం కూడ చేయించలేదని అన్నారు. అందుకే నేడు మా ఇళ్లలోకి మేమ వెళ్ళమని తెలిపారు. ఆర్. ఐ.రమేష్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో విద్యుత్, వాటర్ కనెక్షన్ పనులు పెండింగ్ లో ఉన్నాయని 15 రోజులు గడువు ఇవ్వాలని లబ్ది దారులను కోరగా వారు ససేమిరా అనడంతో ఆర్.ఐ వెనుదిరిగి పోవడం జరిగింది.



## పేద కుటుంబాలకు అండగా ఉంటా

**మండల పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి**


**అక్షర విజేత గజ్వేల్:**

మర్కూక్ మండలంలోని ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన పేద కుటుంబాలకు అండగా ఉంటానని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి అన్నారు.

మర్కూక్ మండల్ లో కర్కపట్ల గ్రామ నివాసి వరిగంటి సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాంరెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.వారి తోపాటు గ్రామ శాఖ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్‌ను పునరుద్దరణ చేయాలి

## కేంద్ర మంత్రి అమిత్ షాకు గనిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి వినతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ నగరంలో ఉన్న సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ ని పునరుద్దరణ (రీ స్టార్ట్ ) చేయాలనీ కేంద్ర హెూం శాఖ, సహకార మంత్రి, గృహ మంత్రి అమిత్ షా కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ మాత్రమే సహకార చక్కెర కర్మాగారం అని ఈ రకమైన నోటీసుకు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కర్మాగారం 1958 లో స్థాపించబడిందని, 1962 నుండి పనిచేయడం ప్రారంభించిందని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ 126 గ్రామాల నుండి 23,216 మంది వాటాదారులను కలిగి ఉందని తెలిపారు. ఈ కర్మాగారం 2005 నుండి కార్యకలాపాలను ఆపివేసిందని, ఈ కర్మాగారానికి నిజామాబాద్ జిల్లాలోని సారంగపూర్ వద్ద 92.12 ఎకరాల భూమి ఉందని, దీనికి విద్యుత్ శక్తి, నీరు, రహదారి, రైలు కనెక్టివిటీ వంటి అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉందని అమిత్ షా కు వివరించారు. ఈ కర్మాగారం 1,250 టిసిడి సామర్థ్యాన్ని కలిగి ఉందని, దాని పూర్తి సామర్థ్యాన్ని తీర్చడానికి, దీనికి 1,62,500 మీటర్లు అవసరం వీటిని మనం 5,000 ఎకరాల చెరకు పొలాల నుండి పొందవచ్చని తెలిపారు. ఫ్యాక్టరీ జోన్లో సగటు దిగుబడి ఎకరానికి 35(ఎంటి) ప్రస్తుతం, ఫ్యాక్టరీ జోన్లో చెరకు ప్రాంతం 200 ఎకరాలు సాగుదారులు గాయత్రీ షుగర్స్ లిమిటెడ్, కామారెడ్డి యూనిట్ కు చెరకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. ఇది సుమారు 90 కి.మీ.దూరంలో ఉండడంతో రైతులపై రవాణా భారం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు. కో అపరేటివ్ సహకార పరిశ్రమలను పునరుద్ధరించడానికి కేంద్ర భారత ప్రభుత్వం 3,000 కోట్ల రూపాయలను ప్రకటించినందున, ఫ్యాక్టరీ జోన్ ప్రాంతంలో 5,000 ఎకరాల వరకు చెరకును పెంచడానికి రైతులు సిద్ధంగా ఉన్నందున, ఎన్‌సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీని పునరుద్ధరించవచ్చని తెలిపారు. నీటిపారుదల, చెరుకు హార్వెస్టర్‌లను రైతులకు మంజూరు చేయాలని, చెరకు ప్రాంతాన్ని, దిగుబడిని మెరుగుపరచడానికి ప్రతిపాదించాలని కోరారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో సహ–తరం ప్లాంట్, డిస్టిలరీలను కూడా స్థాపించవచ్చని అమిత్ షా కు తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన సారంగపూర్ నిజామాబాద్ కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ యొక్క పునరుజ్జీవనం కోసం పై ప్రతిపాదనన నిజామాబాద్ జిల్లా వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రంగా ఉందని కేంద్రమంత్రికి తెలిపారు.

# కోట వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

**– డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ**





**అక్షర విజేత మధిరః–**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారి గా పనిచేస్తూ, ఈ నెల 30వ తేదీన ఉద్యోగ పదవీ విరమణ చేయుచున్న రామన్నపాలెం బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి కోట వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ ఫంక్షన్ ఈరోజు మధిర లోని రెడ్డీ ఫంక్షన్ హాల్ లో, తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఉద్యోగం లోకి వచ్చిన రోజే మన రిటైర్మెంట్ తేదీ కూడా నిర్ణయించబడుతుంది, ఈ మధ్యకాలంలో మనము ఏ విధమైన సేవలు అందించామో అదే మన చరిత్రగా ఉంటుంది. కోట వెంకటేశ్వర్లు ఏ స్థాయిలో ఉన్న విద్యార్థుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడ్డారని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేపర్స్ మొత్తం వారం రోజుల్లోగా పూర్తి చేసి వారికి అందిస్తామని, రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు. కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, కోట వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగిగా మరియు వసతి గృహ సంక్షేమ అధికారిగా చాలా బాగా పనిచేశారని, పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకున్నారని, వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించారని చెప్పారు.

ఈ యొక్క కార్యక్రమంలో మధిర సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొత్త.వెంకటేశ్వరరావు , మహబూబాబాద్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, శివ భాస్కర్, టీఎన్జీవోస్ సత్తుపల్లి అధ్యక్షుడు సిహెచ్.కృష్ణ , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకట్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ ఆర్.నాగరాజు, ఆఫీస్ సూపర్నెంట్ వెక్కిరాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అస్లాం ఖాన్, వసతి గృహ సంక్షేమ అధికారులు, శరత్ బాబు, అంజి బాబు, ధనలక్ష్మి, ప్రభాకర్, సలీం, వెంకటేశ్వర్లు, మరియమ్మ, జానీ బేగం, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగరాజు, రమేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మ వారి సేవలలో కార్పొరేటర్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆషాడం మాసాన్ని పురస్కరించుకుని మహంకాళి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం తరపున కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. పూజల అనంతరం కాలనీలో నెలకొన్న కొన్ని సమస్యలను సంఘ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘానికి చెందిన దానయ్య, అధ్యక్షుడు జనార్ధన్, జనరల్ సెక్రటరీ శివకుమార్, రాజు, శంకర్, పెంటయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షుడి నివాసంలో 'మన కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**



సెకండ్ బజార్‌లో బూత్ అధ్యక్షుడి నివాసంలో ప్రధాని నరేంద్ర మోదీ 'మన కీ బాత్' కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. నాయకులు ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని చూశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కొంటాం దీపిక మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రేరణాత్మక వ్యక్తుల కథలు వినిపించిన ఈ ప్రసంగం పట్ల అందరూ మంచి స్పందన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, సంపత్, గణేష్, విషాల్, తిలక్, నర్సింగ్ పాల్గొన్నారు.

## చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పెరగాలి

**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు.**



**అక్షర విజేత ఖమ్మం త్రి టౌన్ః–**

చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పెరగాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు జరిగిన రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు గతితార్కిక భౌతికవాదం క్లాసును బోధించారు. రెండవ క్లాస్ ను సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు బండారు రమేష్ మతం మతోన్మాదం క్లాసును బోధించారు. ఈ క్లాసులకు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నడవడం లేదు కేంద్రంలో అయినా రాష్ట్రంలో అయిన కొన్ని వేల కోట్లు డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికలలో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఇంకా అనేక ఎన్నికలలో ఇలా డబ్బులు ఖర్చు పెట్టి గెలుస్తా ఉన్నారు. ఇప్పుడు ప్రస్తుతం కేంద్రంలో మతోన్మాదులు పరిపాలిస్తున్నారు. ప్రజలలో మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలలో మత చిచ్చులు పెడుతున్నారు. ముఖ్యంగా ముస్లింల పైన దళితుల పైన అనేక రకాల దాడులు జరుగుతా ఉన్నాయి. మనిషి ఏం తినాలి ఏ బట్ట కట్టాలి కూడా వాళ్లే చెప్తున్నారు మనం తినే ఆహారం మీద కూడా మత దాడి జరుగుతా ఉంది. కాబట్టి ప్రజలందరూ కూడా మతాలు రెచ్చగొట్టే వాదులను తరిమి కొట్టాలని భారతదేశం అంటే హిందూ ముస్లింసు బాయ్ బాయ్ అని పిలుచుకునే దేశం కలిసి మెలిసి ఉండే దేశం. భిన్న మతాలు భిన్న కులాలు కలిగిన దేశం వీళ్ళ మధ్య గొడవలు సృష్టించి ప్రయోజనాల పొందాలనుకునే వాళ్లను చట్టసభలలో లేకుండా చేయాలి అప్పుడే ఈ దేశ భవిష్యత్తుని లౌకిక తత్వాన్ని కాపాడుకోగలుగుతాం. కాబట్టి ప్రజలందరూ కూడా చైతన్యవంతంగా ఉండాలని కమ్యూనిస్టులను చట్టసభలలో ఎన్నుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, యర్రా గోపి,పత్తిపాక నాగ సులోచన, షేక్ సైదులు, షేక్ హిమామ్, శీలం వీరబాబు, యర్రా మల్లికార్జున్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ ఖాసిం, పోతురాజు జార్జి,సారంగి పాపారావు, యర్రా నగేష్, షేక్ బాబు, చీకటిమల్ల శ్రీనివాసరావు, వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, గబ్బేటి పుల్లయ్య, షేక్ అమీనా,కన్నేకంటి శ్రీనివాసచారి.

# పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభానికి విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

## కలెక్టరేట్ వద్ద అమిత్ షాకు స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు,అధికారులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర హెూం మంత్రి మధ్యాహ్నం 2.15 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అమిత్ షాకు బొకేలు అంధించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమిత్ షా వెంట హెలికాప్టర్ లో నిజామాబాద్ కు విచ్చేయగా, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జాతీయ నాయకులు కే.లక్ష్మణ్, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు అమిత్ షాకు సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర హెూం మంత్రి వినాయక నగర్ చేరుకుని నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నుండి కాన్వాయ్ ద్వారా బస్వా గార్డెన్ చేరుకుని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని పసుపు రైతులు, బోర్డు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పసుపు బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా పాల్గొన్న కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు



**అక్షర విజేత, గణపురం:**

గణపురంమండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం ఆదివారం శుక్ల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు.పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించగా ఈ కార్యక్రమంలో కోట గుళ్ళు ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్ పరిరక్షణ కమిటీ సభ్యులు రౌతు కిషోర్,కొయ్యల గౌతమ్ గౌడ్, నల్లగొండ రాజు గౌడ్, పాణిగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల విజేతలకు

### బహుమతులుఅందించిన తుంబురు దయాకర్ రెడ్డి



**అక్షర విజేత ఖమ్మం రూరల్:**

ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం నందు గత పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో అనేక జట్లు పాల్గొన్నాయి.కాగా ఈ రోజు జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ జట్లకు ట్రోఫీ లను అందజేశారు.మొదటి విజేత జట్టు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ 25000 ప్రైజ్ మని ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.అలాగే ద్వితీయ జట్టు కు సైదులు 15000 రూపాయలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది.మల్లా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా దయన్న మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక దృఢత్వాన్నిపెంపొందించుతాయని,మట్టిలో మాణిక్యాలు కూడా గ్రామ స్థాయి నుంచి పై స్థాయి కి వెళతాయని ఆకాంక్షించారు. గతః పది రోజులుగా పి ఎస్ ఆర్ యూత్ మరియు నిర్వాహకులని దయాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ఏ ఏం సి డైరెక్టర్ పంతులు నాయక్,ఆత్మ కమిటీ డైరెక్టర్ లు నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,కొంపల్లి.మహేష్,మద్ది.కిషోర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గార్ల.శేఖర్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్, బత్తినీ.మహేష్,నవీన్,సతీష్ తదితర పి ఎస్ ఆర్ యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ త్వరలో ప్రారంభిస్తాం.

### మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సొసైటి బ్యాంక్ ఆవరణలో మంచాల వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రైతుల కోసం నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులను పాలకవర్గం సభ్యులతో కలిసి పరిశీలించిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి మంచాల మండలం పంచాయతీ రాజ్ శాఖ అధికారులు డి ఈ.అబ్బాస్, ఎఈ మల్లరెడ్డి లు ఈ సందర్భంగా చైర్మెన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కూరగాయాల మార్కెట్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. రైతులు కూరగాయలు అమ్ముకోవటానికి అన్ని వసతులతో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా షెడ్లు ఏర్పటు చేస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో రైతులు పండించిన కూరగాయలు నగరానికివెళ్లి అమ్ముకోకుండా ఆరుట్ల మార్కెట్లోనే రైతులు కొనుగోలు చేసుకునేలా ప్రణాళిక రూపొందిస్తాం అని అన్నారు. ఆరుట్ల కూరగాయల మార్కెట్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించి ఆదర్శ కూరగాయల మార్కెట్ గా పేరు పొందేలా తీర్చిదిద్దుతాం త్వరలో మార్కెట్ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తాం అన్నారు. కూరగాయాల మార్కెట్ నిర్మాణానికి అన్ని విధాలసహకరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ లు వింజమూరి రాంరెడ్డి, జెనిగె వెంకటేష్ యాదవ్, ఆరుట్ల గ్రామ మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా కేంద్ర కారాగార పర్యవేక్షణ అధికారి చింతల దశరథం ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా జైలు అధికారులకు సిబ్బందికి, ఖైదీలతోపాటు ములాకత్ లకు వచ్చిన కుటుంబసభ్యులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ పర్యావరణానికి చెట్లు అవసరమని ప్రతి ఒక్కరు చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. సుమారు 10వేల మొక్కలకు సరిపడా సీడ్ బాల్స్ పంపీణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలర్లు సాయి సరేష్ బాబు, ఉపేందర్ రావు, డిప్యూటీ జైలర్ హనుమంతరావు, ఎడిజె ఎం.అశోక్ కుమార్, నారాయణ, జైలు సిబ్బంది పాల్గొన్నారు.




## తోటి మెకానిక్ కు అండగా నిలిచిన మెకానిక్ సభ్యులు



**అక్షర విజేత గజ్వేల్:**

ప్రమాదం లో కాలు విరిగి బెడ్ రెస్టులో ఉన్న గజ్వేల్ మెకానిక్ బిక్షపతికి ఆదివారం రోజు సిద్దిపేట జిల్లా తరఫున అన్ని మండలాల మెకానిక్ సభ్యుల సహాయంతో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంతం చందు జిల్లా కోశాధికారి తుమోజు నరసింహ చారి చేతుల మీదుగా సిద్దిపేట జిల్లా నుండి10,000 గజ్వేల్ మండలం నుండి 12,000 లు మొత్తం 22,000లు బిక్షపతికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు తడిసిన వెంక రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వీరన్న గారి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట మండల ప్రధాన కార్యదర్శి వాజిద్ బాబా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మెకానిక్ సభ్యులను ఆపదలో ఉన్న వారిని అన్ని విధాలుగా ఆదు కుంటామనిఅన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి గజ్వేల్ మండల అధ్యక్షులు అనిల్, గజ్వేల్ కోశాధికారి చాంద నర్సింహులు, కాజా మోహిన్, విష్ణు,మర్కూక్ మండల అధ్యక్షులు చేబర్తి రాజు, ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ,జగదేవ్ పూర్ ఉపాధ్యక్షులు కనకయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాడ్‌బండ్ చందులాల్ బౌలీలో రూ.50 లక్షల అభివృద్ధి పనులకు శ్రీగణేష్ శంకుస్థాపన



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

కంటోన్మెంట్ వార్డు 6, లో ఎమ్మెల్యే శ్రీగణేష్ 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం ప్రాంతంలోని చందులాల్ బౌలి కాలనీలో సిసిరోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆదివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వర్షాకాలం ముందున్న నేపథ్యంలో స్థానికులకు ఇబ్బంది కలగకుండా పనులు వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. తమ కాలనీలో సిసిరోడ్డు మరియు డ్రైనేజీ పనులను ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ స్థానికులు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడి అవమానం

### దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ జుట్టు మహేందర్

**అక్షరవిజేత,దేవరకొండ**



దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ జుట్టు మహేందర్ మాట్లాడుతూ

మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన జుట్టు మహేందర్ మాదిగ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న జుట్టు మహేందర్ మాదిగ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమనీ హెచ్చరించిన జుట్టు మహేందర్ మాదిగ మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసి,కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నాని స్పష్టం చేశారు మీడియా స్వేచ్ఛను బెదిరింపులతో,దాడులతో అడ్డుకోవాలని ప్రయత్నించడం హేయనీయం మహా న్యూస్ పై దాడికి పాల్పడిన వారితో పాటు,ఉసిగొల్పిన వారినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచనతెలంగాణ మాదిగ సైన్యం దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ జుట్టు మహేందర్ మాదిగ అన్నారు.

# ఇంటింటికి బిజెపి గొడుగుల పంపిణీ..



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోని 12వ వార్డులో బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ బీజేపీ గొడుగుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.గజ్వేల్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ వర్షకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాల నిమిత్తం గొడుగులు ప్రత్యేకంగా తయారు చేయించిన సందర్భంగా 12వ వార్డు ప్రజలకు ఇంటింటికి గొడుగుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ నాయిని సందీప్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ దేశం కోసం,ధర్మం కోసం అహర్నిశలు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారు.వికసిత భారత్ లక్ష్యంగా దూసుకుపోతూ,ఇప్పటికే అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకొని 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశంగా తీర్చిదిద్దారు.వారి అడుగుజాడల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వర్తింప చేయుటలో ముందుంటున్నాము.దాంట్లో భాగంగా ఆదివారం రోజు 12వ వార్డులో బిజెపి నాయకులు అందరం కలిసి వర్షాకాలానికి అవసరమైన గొడుగులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, గజ్వేల్ బిజెపి నాయకులు పంజాల రాజు గౌడ్, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి కుమార్, బిజెపి సీనియర్ నాయకులు మంద వెంకట్, కాశమైన సందీప్, 128 పోలింగ్ బూత్ అధ్యక్షుడు భైరి రవి పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ.
-స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌ల నిర్వహణ



అక్షర విజేత ఖమ్మం:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇనగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్దిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.

ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు.

ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజకీయ చైతన్యమే అంతిమ లక్ష్యం

ప్రతి గ్రామంలో సగర కుల గురువైన
శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహం ప్రతిష్టించాలి.
సాగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రాబోయే రోజులలో రాజకీయంగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా సగర సంఘం కార్యవర్గ సమావేశం ఇబ్రహీంపట్నం పరిధిలోని రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర గెస్ట్ హౌస్ లో జిల్లా అధ్యక్షులు మార్క సతీష్ సగర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ జాతి మనుగడ కోసం రాజకీయ చైతన్యమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సగరుడు నివాసం ఉంటున్న ప్రతి గ్రామంలో సగర కుల గురువైన శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహం ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగర జాతి చైతన్యాన్ని ప్రదర్శిస్తూ అత్యధిక గ్రామాలలో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా సగర సంఘం కార్యవర్గం సమర్థవంతంగా పనిచేస్తుందని అభినందించారు. ఇతర జిల్లాలకు ఆదర్శంగా రంగారెడ్డి జిల్లా నాయకత్వం పనిచేస్తుందని కొనియాడారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరింత పటిష్టవంతమైన నాయకత్వ పటిమతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా నాయకత్వం చేపడుతున్న ఏ కార్యక్రమానికైనా రాష్ట్ర సంఘం పూర్తి మద్దతు ఉంటుందని హరికిషన్ సగర హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్ సగర, జిల్లా నాయకులు నాగేశ్వర్ సగర, నవీన్ సగర, యువజన సంఘం నాయకులు, జిల్లా కార్యవర్గ నాయకులు, గ్రామ కమిటీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

ుమందుముల పరమేశ్వర్‌రెడ్డి..

అక్షర విజేత, ఉప్పల్:

మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం లో సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులిగిరి భార్గవి ?42 వేలు,పళ్ళ రచన ?50 వేలు మామిళ్ళ అనిల్ యాదవ్ ?60 వేలుసుగుణమ్మ ?60 వేలు మంగమ్మ ?55 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫిక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, ప్రనిల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఎంపీ ఈటల రాజేందర్‌కు నాగారం ప్రజల విజ్ఞప్తి

-రోడ్డు వైండింగ్ బాధితులకు నష్టపరిహారం ఇప్పించండి..
-నాళాల అక్రమలుతొలగించేందుకు అధికారులను అదేశించండి..
-అండర్ గ్రౌండ్ పనులు పూర్తికి 10 కోట్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు.



అక్షర విజేత, కీసర నాగారం:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో లోని కోమటివాని కుంట నుంచి చర్లపల్లి చెరువు వరకు నిర్మిస్తున్న డ్రైనేజీ మాకు ఎంతో ఉపయోగపడుతుందని 18 కాలనీల వసూలు,రోడ్డు వైండింగ్ బాధితులు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోకుట్ల ఆనంతరెడ్డి,,బిజ్జె శ్రీనివాస్ గౌడ్,గూడూరు సబితా, ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎంపీ ని కలిసారు

రోడ్డు వైండింగ్ బాధితు నష్టపరిహారం ఇప్పించాలి,సుమారు 200 మంది 18కాలనీ వాసులు ప్రస్తుతం నడుస్తున్న డ్రైనేజీ వ్యవస్థతో మాకు వర్షం నీటి ముంపు కష్టాలు ఈ డ్రైనేజీ నిర్మాణం ద్వారా తొలగిపోతాయని ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎంపీ స్పందిస్తూ 25 సంవత్సరాల రాజకీయ నా జీవితంలో ప్రజలకోసం వారి సౌకర్యార్థం నేను చేపట్టినపనులకు పూర్తి కాగానే వచ్చి ప్రారంభించి ఇంత బువ్వ తినిపొండ్రి అనిపిలిచారు కానీ పనులను అడ్డగిస్తున్నవారిని నేను మొదటిసారి చూస్తున్నాననిఎంపీఆశ్చర్యం,ఆవేదన వ్యక్తం చేశారు. నాగారం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అప్పటికే ప్రారంభమై పనులు నడుస్తున్నప్పుడు ఎంపీ ఎన్నిక సమయంలో ఆయా కాలనీల పర్యటనలలో భాగంగా అక్కడికి వెళ్లగా పూర్తి కావడానికి నిధులు అవసరంఅనిప్రజాప్రతినిధులు ,రాజకీయనాయకులు ,ప్రజలు తమ దృష్టికి తీసుకురాగా వర్షాకాల కష్టాలు రావద్దని 10 కోట్లు ఎంపీ గా నిధులు కేటాయి %శీ%చడం జరిగింది అని ఎంపీ తెలిపారు.కాలనీల వాసుల కష్టాలు తీర్చేందుకు నిదులు ఇచ్చాము తప్ప రాజకీయం చేయడానికి కాదని హితువు పలికారు.బిఆర్ఎస్ ప్రభుత్వం లోమంజూరైన నిధులతో ప్రారంభించిన పనులకుఇంకా నిధులు కాబట్టి అప్పుడే ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తో ప్రభుత్వం నిధులు రావడానికి ఆలస్యం అవుతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కోరగా 10కోట్లు నిధులు మంజూరు చేసారని మాజీ ఛైర్మన్, చంద్రారెడ్డి,బిజ్జె శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు గౌడ్,ఆనంతరెడ్డి తెలిపారు. 18 కాలనీల ఉపయోగపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి వర్షాకాల%శీ% కష్టాలు తొలగించాలని వారు,కాలనీ వాసులు కోరారు.

వారి యొక్కడిమాండ్లు:నాగారం లో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో సుమారు 100 కుటుంబాల ప్రజలు స్థలాలు కోల్పోయారు కేంద్రప్రభుత్వం నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో భూమి కోల్పోయిన వారికి 8 రేట్లు వారికి నష్టపరివారం ఇవ్వాల్సి ఉందని తెలిసింది కావున నిర్వాసితులకు ఆదుకునేందుకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని ని కోరుతున్నాం.రోడ్డు వై%శీ%డింగ్ నాగారం అప్పుడు గ్రామపంచాయతీమాకు నష్టపరిహారం ఇప్పించి అధికారులు వేయవచ్చు అంటే రోడ్డు వెంట డైనేజీ వేయడానికి మాకు అభ్యంతరం లేదుభూగర్భజలాలు పెంపొందించే దుకు కుంటలు,నాళాలు పరిరక్షించాలనికోరుతున్నామునాగారంలోనిక ోమటివానికుంటా,దయారకుంటా,చర్లపల్లి చెరువు లను మంచి నీటి కుంటాలుగా చేరువులుగా తీర్చిదిద్దాలని,కుంట లకు చెరువులకు అనుసంధానంగా వున్న నాళాలను పునరుద్ధి%శీ%చాలని కబ్జాలకుగురైననాలాలు,కుంటలు,చెరువులు కబ్జాలను తొలగించి మంచినీటి గా పునరుద్ధి%శీ%చాలని కోర్చున్నాము నాగారం ప్రజల సౌకర్యార్థం ప్రస్తుతం చేస్తున్న డ్రైనేజీ పనులకు పూర్తి సహకారం అందిస్తూ10కోట్లు నిధులు కేటాయించినందుకుధన్యవాదాలురోడ్డు వెడల్పు లో భాగంగా స్థలంకోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందేవిధంగా కృషి చేస్తే100 కుటుంబాలతో పాటు డ్రైనేజీ వస్తున్న కాలనీ వాసులంతా మీ వెంటే ఉంటామనితెలియజేసుకుంటున్నాము.కోమటివాని కుంటా నుంచి దయారకుంటా కు వచ్చే నాల బి ఎం ఆర్ నుంచి వెళు తుందిదయారకుంటా కబ్జా ఏంటీ ఎవరు కబ్జా చేశారు అనేది జగమెరిగిన సత్యంఇి దయారకుంటా నుంచి చర్లపల్లి చెరువు కు వెళ్లే నాల మొత్తం కబ్జాకు గురైంది ఇది- కొత్త బావి ఉంది యజమాని దీపక్ ప్రసాద్ తివారి సంజీవప్రసాద్ అతను లేఅవుట్ చేసి నాలను కబ్జా చేసాడు. లేఅవుట్ లో పార్కులేదు, ఆటస్థలాలు లేవు లేఅవుట్ పూర్తి అక్రమందీనిపై ఎంక్వరి నిర్వహించి చట్టరీత్యా చర్యలు తీసుకోని కాలనీ ప్రజలు న్యాయం చేయాలని కోరుతున్నాం. మోడీ బిల్డర్స్ నాలపైనే బిల్డింగ్ కట్టారు నాలకు అడ్డంగా గోడ కట్టారు దానితో పాటు అక్రమాలను తొలగించి నాలకు అడ్డంగా ఆక్రమిత ప్రాంతం లో యధావిధిగా నాల ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు 18కాలనీ అధ్యక్ష,కార్యదర్శు, నక్క కిషోర్ గౌడ్,నర్సింగ్ 200 మంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏదీ

సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్

అక్షర విజేత గరిడేపల్లి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారులకు అందని ద్రాక్షగానే మారిందని సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు.ఆదివారం గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలే తప్ప ఫలాలు మాత్రం అందడం లేదని మండలానికో గ్రామం దత్తత పేరుతో ఒక్క శాతం కూడా అమలు చేయకుండా చేతులు దులుపుకొన్నది.అర్హుల జాబితా పేరుతో హడావుడి చేసి అటకెక్కించిందన్నారు. భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పెట్టిందని 17 నెలలు అవుతున్న ఉసే లేదని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ, వ్యవసాయ కార్మికులను మాత్రం హీనంగా చేస్తున్నాయని అన్నారు. కమ్యూనిస్టు బలహీనంగా ఉండటం వల్ల పాలక పార్టీలు తమ ఇష్టానుసారం చేస్తున్నాయన్నారు.పార్లమెంట్ ,అసెంబ్లీ లలో కార్మికులు రైతుల విషయాలపై చర్చించే ప్రజాప్రతినిధులు కరువయారని,కమ్యూనిస్టు బలంగా ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిలకర పెంటయ్య,పందిరి వీరారెడ్డి, రేవూరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ పేషెంట్ కు ఆర్థిక సాయం అందజేత

క్రైస్తవ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాసారం ప్రేమ్ కుమార్

అక్షరవిజేత, దేవరకొండ



దేవరకొండ మండలం షాకెల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య వయసు 60 సంవత్సరాలు, డయాలిసిస్ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లో హస్తినాపురం లోని అగస్త్య హాస్పిటల్ లో చేరారు, పరిస్థితి తీవ్రంగా ఉండడంతో మరుసటి రోజు చనిపోయారు, పెండింగ్ లో ఉన్న 70, వేల రూపాయలను చెల్లించలేని పరిస్థితిలో ఉండడం వల్ల పేషంట్ బంధువులు క్రైస్తవ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు ఓయూ ఉద్యమ నేత డాక్టర్ మాసారం ప్రేమ్ కుమార్ ను సంప్రదించడంతో, వెంటనే హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి డెడ్ బాడీని పంపించారు,ఈ సందర్భంగా అగస్త్య ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# సర్దార్ సర్వాయి పాపన్న ఘనంగా విగ్రహ ప్రతిష్ట



**అక్షర విజేత గరిడేపల్లి**

తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు.గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ చరమంద రాజు పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగిర్దర్ ఆగడాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు. చాకలి మంగలి కుమ్మరి దూదేకుల ఇలా బహుజనుల ను ఏకం చేసి మొగల్ చక్రవర్తి ఔరంగజేబును పరిగెత్తించి గోల్కొండ ఖిల్లా ను ఏడు నెలలు పాలించిన సాహస వీరుడు సర్వాయి పాపన్న మహారాజ్ అన్నారు. కేవలం 12,000 మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో భువనగిరి కోటను కేంద్రంగా చేసుకొని 30 సంవత్సరాలు పాలించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేటి యువత పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని పాపన్న జీవితం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించారు. యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్ బత్తిని ధర్మయ్య గౌడ్ చామకూరి గురుస్వామి గౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్, అనంతు చంద్రయ్య గౌడ్ చామకూరి అంజి గౌడ్,అనంతు వీరబాబు గౌడ్, మండవ సైదులు, రాయి కింది వెంకన్న, బత్తిని శివ, పోలంపల్లి అంజి,మెల్ను ఉపేందర్, మండవ రవికుమార్, అనంతు బిక్షం,బండి తిరపయ్య, బత్తిని గురుస్వామి, చామకూరి మహేష్ పోలంపల్లి హుస్సేన్, చామకూరి వెంకటప్పయ్య, నేలపట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 11 12 తేదీల్లో ఖమ్మంలో జరిగే కెవిపిఎస్ జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**౹-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపు**



**అక్షర విజేత ఖమ్మం౹-**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు జూలై 11,12 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలోనీ మంచికంటి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు, ఈ క్లాసుల జయప్రదానికి విరివిగా హార్దిక, ఆర్థిక సహకారాన్ని అందించి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ కోరారు. ఆదివారం న స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం ఉన్నట్ట లేనట్టా అని ప్రశ్ని%శీ%చ్చారు. రాజీవ్ యువ వికాసం వలన దళితులకు ఒనగూరేదేమి లేదని అన్నారు. సంక్షేమ పథకాల జాడే లేదన్నారు. ఎన్నో ఆశలతో ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దళిత యువకులు ఎదురు చూస్తున్నారని, ఏ ఒక్క స్కీమ్ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఉన్న గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్యా, వైద్యం అందరికి ఉచితంగా అందించాలని కోరారు. జూలై 11,12 తేదీల్లో ఖమ్మంలో జరిగే క్లాసులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు, క్లాసులకు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబుతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై క్లాసులు బోధించనున్నట్లు వారు తెలిపారు.

ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల భారతి, బండి రమేష్, జిల్లా ఆఫీసు బేరర్స్ పాపిట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, నకరికంటి చిరంజీవి, మాగి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్కంపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పునరుద్ధరించాలి

## కేంద్ర మంత్రి అమిత్ షాకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే వినతి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండలం లక్కంపల్లి గ్రామంలో ఉన్న 200 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్రం ఇంతకుముందు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ స్థాపనకు పూర్వపు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చేత కొనుగోలు చేయబడిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రస్తుతం చెప్పిన భూమి అందుబాటులో ఉందని కేంద్ర మంత్రి అమిత్ షా కు తెలియచేశారు. దీని వ్యూహాత్మక ప్రదేశం, అనుకూలత దృష్ట్యా, ఈ భూమిని ఏదైనా కాబోయే ఆహార ప్రాసెసింగ్ యూనిట్‌కు కేటాయింపు కోసం పరిగణించవచ్చని ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రంగా ఉంది. వరి, పసుపు ఏదైనా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను స్థాపించడం ఈ ప్రాంతం యొక్క అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వ్యవసాయ విలువ అదనంగా ఒక పూరకాన్ని అందిస్తుంది, ముఖ్యంగా స్థానిక యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. అంతేకాకుండా, అప్పటి ఆహార ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, భారత ప్రభుత్వం అప్పటి మంత్రి. హర్సిమ్రత్ కౌర్ బాదల్, ఫుడ్ పార్కును 25 ఎకరాల పరిధిలో ప్రారంభిస్తుండగా స్మార్ట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ 2019 సంవత్సరంలో అదే ప్రదేశంలో నిజామాబాద్ జిల్లాలోని కాబోయే ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు అవసరమైన మద్దతు ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. అందువల్ల, స్థానిక ఉపాధి పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించే ఆసక్తితో, ఈ ప్రతిపాదనను దయతో పరిగణించమని ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల సెటప్ కోసం కేంద్ర మంత్రి ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కోరారు.

# జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ఘన స్వాగతం పలికిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



నిజమాబాద్ లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయము ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాజర్యేందుకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కు ఇందల్వాయి వద్ద నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఇంచార్జి సీతక్క, మంత్రి తుమ్మల కు కలిసి స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి తో పాటు ఎఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, టిపిసిసి డెలిగేట్, నిర్మల్ జిల్లా పరిశీలకుడు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాధర్, నవీన్ గౌడ్, బాల్ రాజ్, రవి, సాయి రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐసి డిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు బస్వా గార్డెన్స్ లో పసుపు రైతులతో జరిగే జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. నూతనంగా జిల్లా ఇంఛార్జి మంత్రిగా నియమితులైన తర్వాత మొదటి సారి జిల్లాకు విచ్చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు కు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పుష్ప గుచ్చం అందించి ఆహ్వానించారు.

# సాయి చంద్ సేవలు మరువలేనివి

**మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో సాయిచంద్ సేవలు మరువలేనివని మాల యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుడు,గాయకుడు మాజి గిడ్డంగుల చైర్మన్, సాయిచంద్ వర్ధంతి సందర్భంగా తన సొంత గ్రామం వనపర్తి జిల్లా అమర చింత గ్రామంలో అయిన విగ్రహ ఆవిష్కరణకు మాల యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ ,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సుల్తాన్పూర్ వెంకటన్న, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత మంచంపల్లి శ్రీనివాస్ ,మరియు నర్సింహులు సార్ ముత్తయ్య సార్, నాగరాజు, సురేష్ ,గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో సాయిచంద్ సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన పాటలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను రాష్ట్ర ఉద్యమంలో మమేకం చేశారని అన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమరాజ్ కనకరాజు...**
**క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ...**



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమరాజ్ కనకరాజు అన్నారు. ఆదివారం చందుర్తి మండలం ముడపల్లి గ్రామలోని క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ యువత ఖాళీ సమయంలో ఎవరికి నచ్చిన క్రీడల్లో వారు సమయం కేటాయించాలని, రానున్న రోజుల్లో చందుర్తి మండలం నుండి రాష్ట్ర స్థాయిలోకి వెళ్లి ప్రదర్శన ఇచ్చేలా మంచి క్రీడాకారులు కావాలని కోరారు. యువత క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుంటూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా వారి విలువైన సమయాన్ని క్రీడల కోసం కేటాయించాలని అన్నారు. అలాగే 20 వ తేదీన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మూడపల్లి లోని క్రీడా మైదానాన్ని పరిశీలించి క్రీడాకారులకు క్రీడా మైదానాన్ని సంవత్సరం లోపు అందుబాటులోకి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సురేష్ (కెప్టెన్), రాజు, సుబ్బు, మధు, భాస్కర్, రాకేష్, హరీష్, మణి, సాగర్, మణి చరణ్, మహేష్, ప్రశాంత్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించి కేంద్ర హెూంశాఖ మంత్రి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



: నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి, సీనియర్ నేత ధర్మపురి శ్రీనివాస్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా ఆవిష్కరించారు. మాజీ మంత్రి డిఎస్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని బైపాస్ రోడ్డులో ఆయన తనయుడు నిజామాబాద్ ఎంపిధర్మపురి అరవింద్ రూ.44లక్షలతో 14 అడుగుల కాంస్య విగ్రహాన్న ఏర్పాటు చేయించారు. కాగా నిజామాబాద్ జరిగే పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా హెూంశాఖ మంత్రి అమిత్ షా చేత డిఎస్ విగ్రహ ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో పాటు ఇన్ ఛార్జి మంత్రి సీతక్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపి ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, నుడా ఛైర్మన్ కేశవేణు,రాష్ట్రవ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తల కైనా.!

**పేద ప్రజల స్థానికుల ఆరోపణ!!**

**అక్షర విజేత, శివంపేట.**



శివ్వంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పథకంలో అసమానతలు చోటు చేసుకున్నట్లు పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమున్నా ఇళ్లు లభించక కొందరు నిరాశకు లోనవుతుండగా, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే ప్రాధాన్యం ఇచ్చి ఇళ్లు మంజూరు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా రుస్తుపేట నవీన్ విలేకరులతో మాట్లాడుతూ నిజంగా ఇళ్లు అవసరమున్న మా లాంటి పేదవారిని పక్కన పెట్టి, అధికార పార్టీలో ఉన్న వారికి ఇళ్లు ఇచ్చారు. ఇది ఎంతవరకు న్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.

# అమిత్ షా సభకు పాదయాత్రగా వెళ్లిన ఎల్లమ్మ గుట్ట సీనియర్ బిజెపి నాయకులు బొబ్బిలి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

అమిత్ షా సభకు ఎల్లమ్మ గుట్ట సీనియర్ బిజెపి నాయకులు బొబ్బిలి వేణు గోపాల్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పాదయాత్ర నిర్వహించి సభకు తరలివెల్లారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం వేడుకకు విచ్చేస్తున్న అమిత్ షా కార్యక్రమానికి ఎల్లమ్మ గుట్ట ప్రాంతం నుండి పెద్ద ఎత్తున యువతి ,యువకులు ,మహిళలు పాదయాత్రలో పాల్గొన్నారు.



## డిస్ట్రిక్ లెవెల్ సెలక్షన్స్‌లో ఎంపికైన గురుకుల విద్యార్థినిలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా డిస్టిక్ అథ్లెటిక్ అసోసియేషన్ డిస్టిక్ లెవెల్ సెలక్షన్స్ లో
మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని గురుకుల పాఠశాల మరియు కళాశాలకు చెందిన ఏ.హర్షిత లాంగ్ జంప్ 1 ర్యాంక్ (అండర్ 14),జి హారిక 1 రాంక్ (అండర్ 12)పి.మౌనిక 2 ర్యాంక్ హండ్రెడ్ మీటర్స్,కే కీర్తిక సెకండ్ రాంక్ సాధించి ఎంపికైనట్లు పిఈటి మధులిక తెలిపారు.

## పెద్దపులి వేషాలు వేసేవారు పోలీసుల సూచనలు పాటించాలి

అక్షర విజేత మల్యాల కొండగట్టు




మల్యాల మండలంలో మొహర్రం వేడుకలు సందర్భంగా పెద్దపులి వేషం వేయు వారికి ఎస్సై నరేష్ పలు సూచనలు చేశారు.ఎవరైతే పెద్దపులి వేషం వేయిచున్నారో వారి యొక్క పూర్తి వివరాలు పోలీస్ స్టేషన్ నందు తెలపాలని.పోలీసు ఇచ్చే సూచనలను పాటించవలెను,ఏ రోజైతే పెద్దపులి వేషం వేయాలనుకుంటున్నారో ముందే తెలియజేయడం వలన తగిన భద్రత కల్పించడం జరుగుతుందని. ఎలాంటి ఇబ్బందులు జరిగిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే సత్యం



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం కేంద్రానికి చెందిన గసిగంటి అజయ్ అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూ ఆర్థిక సాయం,నూకపల్లి గ్రామానికి చెందిన బీణవేణి పెద్దన్న అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10, 000 రూ ఆర్థిక సాయం,నూకపల్లిలో కనకట్ల హిమబిందు మరియు రంగినేని జడల నరసయ్య,నులుగొండ భూమన్న లు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,కనకట్ల జలంధర్, మిర్జ్టీ శీను,మల్లేశం,ప్రవీణ్,రాజా నర్సింగరావు, మహిపాల్ రెడ్డి,ప్రశాంత్,వెంకటేష్, రాజలింగం,రవి, ప్రభాకర్,కమలాకర్,మనోజ్,ప్రసాద్, నివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను- చెక్కల గణేష్ ముదిరాజ్

అక్షర విజేత, కీసర నాగారం:



మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో నీ ఆరో వార్డు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నేను నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని చెక్కల గణేష్ముదిరాజ్అన్నారు.ఆదివారం జగదేవపూర్ మండలంలోని బిజి వెంకటపుర్ గ్రామానికి చెందిన చెక్కల గణేష్ ముదిరాజ్ హైదరాబాదులోని నాగారం మున్సిపాలిటీ లో నివాసం ఉంటున్నాడు.నాగారం మున్సిపాలిటీ శిల్పా నగర్ వివేకానంద నగర్ కాలాని 6వ వార్డు కు చెక్కల గణేష్ ముదిరాజు ను అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా చక్కల గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని వారు పేర్కొన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే ఆలోచిస్తూ వారి సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని చెప్పారు.నాగారం మున్సిపాలిటీ 6 వార్డు శిల్పనగర్ వివేకానంద నగర్ కాలనీ వాసులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు.కాలనీవాసుల ప్రజా సమస్యలె నా సమస్యలుగా భావిస్తూ పనిచేస్తా అని పేర్కొన్నారు.నాకు ఈ అవకాశం ఇచ్చిన కాలనీ వాసులందరికీ నా హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులుస్వామ్.మల్లికార్జున,శ్రీహరి,రాజు,కృష్ణ, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం

### మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

వైద్యరంగంలో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్న వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిజామాబాదులో ప్రారంభించడం అభినందనీయమని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఖలీల్ వాడిలో వెల్ నెస్ ఆసుపత్రిని ఆదివారం బోధన్ ఎమ్మెల్యే తో పాటు ఎంపి అరవింద్ ధర్మపురి ప్రారంభించారు. అత్యాధునిక వైద్య విధానంతో ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. హైదరాబాద్ మహానగరానికి వెళ్లకుండా అత్యాధునిక వైద్య సౌకర్యాలతో మెరుగైన వైద్యాన్ని జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి తీసుకునిరావడం అభిందనీయమనిఅన్నారు. నిజామాబాద్ నగరంలో వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ను యాజమాన్యం సుమన్ గౌడ్, వివేకానంద రెడ్డి, అసద్ ఖాన్, నిజామాబాద్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ముందర ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బీన్ హందాన్, నూడ చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించి, హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ తమ వెల్ నెస్ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, గైనాలజీ, ఈ ఎన్ టీ, పల్మనాలజీ, క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అతి తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్యం నిజామాబాదులో అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ నిజామాబాద్ లో మొదటిసారిగా ఐవియుఎస్ టెక్నాలజీ, 3ఇన్ వన్ సీమెన్స్ క్యాథ్ లాబ్ ద్వారా 99శాతం ఖచ్చితత్వంతో హృదయ నాళాల లోపాల గుర్తింపు - హృదయం, మెదడు, రక్తనాళాల చికిత్సలు అన్నీ ఒకే ల్యాబ్లో, అత్యాధునిక జర్మన్ టెక్నాలజీతో అందుబాటులో ఉందని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. అత్యాధునిక గ్యాస్ట్రో సెటప్ టెక్నాలజీ తో పిఒఇఎం అనే ప్రక్రియతో కత్తిరింపు లేకుండా, నొప్పిలేని చికిత్సతో అదే రోజు డిశ్చార్జ్ అవకాశం ఉంటుందన్నారు. న్యూరో మైక్రోస్కోప్ ద్వారా మెదడు ఆపరేషన్లలో 0.1ఎంఎం భాగాలు కూడా స్పష్టంగా కనిపించి, ప్రమాదం తగ్గించి విజయం పెరుగుతుందని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. అలాగే ఎఫ్ 4కే లాపరోస్కోపీ సెటప్, సింగిల్ పోర్ట్ సర్జరీ ద్వారా అధునాతన విధానంలో పెద్ద ఆపరేషన్లు, తక్కువ మచ్చలు, వేగంగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. దక్షిణ భారతదేశంలోనే అత్యాధునిక సదుపాయాల ఉన్నాయని, హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదని తక్కువ ఖర్చుతో ప్రపంచ నాణ్యత వైద్యం, 30ం వైద్య విభాగాలు ఒకే కేంద్రంలో అందుబాటులో లభిస్తాయని తెలిపారు. ఇంటర్నేషనల్ %జీజ×% అక్రిడిటేషన్ వచ్చే సంవత్సరం సీనియర్ సిటిజెన్స్కు, మెంబర్షిప్ కార్డ్ ఉన్నవారికి ప్రత్యేక రాయితీ ఎఐఐఎంఎస్ దేశంలో పేరొందిన మెడికల్ కళాశాలలలో శిక్షణ పొందిన వైద్యులు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.

# వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలు బాగా పండాలి

### పార్వతి పరమేశ్వరుని ఆలయ కమిటీ ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అతివృష్టి అనావృష్టిలో కొట్టుమిట్టాడుతున్న రైతాంగానికి సకాలంలో వర్షాలు లేక పండించిన పంటలు ఎండు ముఖం పట్టాయని ఎల్లకొండ పార్వతి పరమేశ్వర దేవస్థానం ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వరుణ దేవుని కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజకీయ పార్టీల కతీతంగా గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని పూజా కార్యక్రమంలో తమ వంతు సహకారంగా పాల్గొన్నారు. పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో వరద పాశం మూసి వాగులో గల శివలింగం దగ్గర భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు వికారాబాద్ జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ఎల్లకొండ పార్వతీ పరమేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో ఇలాంటి మహోత్తర కార్యక్రమం ఏర్పాటు చేయడం విశేషమని పలువురు పేర్కొంటున్నారు. ఆలయ ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి ముందుకొచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే ఆలయ అభివృద్ధి చెందిందని వివిధ పార్టీల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పురోహితులు వివిధ పార్టీల నాయకులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది సమీపంలోని గుండంలో స్నానాలు ఆచరించి సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ జిల్లా నూతన కమిటీని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ జిల్లా నూతన కమిటీని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అభినందించి సన్మానించారు. ఆదివారం నిజామాబాద్ రూరల్ క్యాంప్ ఆఫీస్ లో నిజామాబాద్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ నూతన కమిటీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే నూతన జిల్లా కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలుపుతూ, నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ మండలంలోని గిరిజనులందరు తనకు ఎంతో అభిమానమని అన్నారు. ప్రతి మండలంలోని తండావాసులు నాపై అభిమానంతో మెజారిటీ ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. మీకు అవసరమైన బంజారా భవనాన్ని కట్టుకోవడానికి నిధులు, స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఆలిండియా బంజారా సేవా సంఘ నిజామాబాద్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కేతావత్ యాదగిరి నాయక్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జాతీయ మాజీ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలవత్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్, నిజాంబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ గౌరవ అధ్యక్షులు చంద్రు నాయక్ ఎన్నికల్లో పాల్గొన్నారు. నూతన కమిటీ గా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా అధ్యక్షులు మూడ్ బాబు రామ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కొర్ర గంగాధర్ నాయక్, కోశాధికారిగా దియావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్, చందర్ నాయక్, కేతావత్ ప్రకాష్ నాయక్, మూడ్ తారాచంద్, మలవత్ రాములు నాయక్, జిల్లా కార్యదర్శిలు బాదావత్ బలరాం నాయక్, జరుపల భీమ్లా నాయక్, జాదవ్ గణేష్ నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శి బానోత్ జీవన్, మాలవత్ రమేష్ నాయక్, ధరం సోద్ మోహన్ నాయక్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా అడ్వైజర్ సంగు నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కేతావత్ సురేష్ నాయక్ కమిటీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి,జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, శివాజీ నాయక్, చందర్ నాయక్, రవి నాయక్, మోజీరా నాయక్, రవి నాయక్, జీవన్ నాయక్, మోహన్ నాయక్, రూప్ సింగ్ మోహన్లాల్ , బాలసింగ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పేదల పెన్నిధి డిఎస్

## నాన్న ఆత్మ శాంతికోసమే పేదలమధ్య వర్ధంతి మాజీ మేయర్ సంజయ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ ముద్దు బిడ్డ , పేదల పెన్నిది డిఎస్ ఆత్మశాంతి కోసమే పేదల మధ్య ఆయన వర్ధంతి కార్యక్రమంనిర్వహించానని నగర మాజీ మేయర్ సంజయ్ అన్నారు. మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కు పేద ప్రజలు అంటే ఇష్టమని పేద ప్రజల సంక్షేమానికే తపించేవారని అన్నారు. ఆదివారం నగరంలోని శివాజీ నగర్ లో గల ఐటిఐ మైదానంలో మాజీ మేయర్ సంజయ్ ఆధ్వర్యంలో డి శ్రీనివాస్ ప్రథమ వర్ధంతిని పేద ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. అంతకుముందు డి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి డిఎస్ అభిమానులు స్థానికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పేదలే నాకు ముఖ్య అతిథులుగా వచ్చారని భావిస్తున్నానని అన్నారు. అలాగే ప్రథమ వర్ధంతి వచ్చిన పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ కులకర్ణి, రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు, నరేందర్, తోట రాజశేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులకు ప్లాట్లు

**-త్వరలో రాజీవ్ స్వగృహలో ప్లాట్ల కేటాయింపులు**
**-జులై 10 లోగా బ్యాంకులో రెండు లక్షలు డిపాజిట్ చేయండి**
**-ఏలూరు శ్రీనివాసరావు విజ్ఞప్తి**

**అక్షర విజేత ఖమ్మం:-**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం టి జి ఓ భవనం లో జిల్లా అధ్యక్షులు కట్ట కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ కి చిందిన పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది..

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ స్వగృహ ప్లాట్స్ అలాట్మెంట్ మిగిలిపోయిన పనినీ ఏ విధంగా చేయాలి హైదరాబాదు స్థాయిలో ఖమ్మం జిల్లాలో గెజిటెడ్ ఉద్యోగాలకు గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఈ ఫ్లాట్స్ ని నిర్మించాలని తెలియజేయడం జరిగింది అదేవిధంగా మొత్తం ఫ్లాట్స్ 576 ఫ్లాట్స్ కలిగి ఉన్నవి అందరిలో 1150 ఎస్ ఎఫ్ టి తో 2008 ఫ్లాట్స్ , 1450 ఎస్ ఎఫ్ టి తో 288 ఫ్లాట్స్ ఉన్నాయనీ. ఇప్పటివరకు హౌసింగ్ సొసైటీలో 975 మంది మెంబర్షిప్ తీసుకోవడం జరిగిందనీ, తీసుకున్న సభ్యులు వచ్చే నెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోని ఎన్ ఎస్ టి రోడ్ లో ఉన్న ఎస్బిఐ బ్యాంకు లో 2 లక్షల రూపాయలు ఇనిషియల్ గా డిపాజిట్ చేయవలెను అలా చేసిన 576 మందికి మాత్రమే ఫ్లాట్స్ కలిగి ఉంటారని తెలిపారు. 576 ఫ్లాట్స్ వరకే రెండు లక్షల రూపాయల డిపాజిట్ అమౌంటు తీసుకోవడం జరుగుతుంది ఆ తీసుకున్న సభ్యులు వారి ఏ ప్లాటు కావాలో తెలియజేస్తే అంతకుమించి ఉంటే లాటరీ ద్వారా ఫ్లాట్స్ అదేవిధంగా అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ అలాట్మెంట్ చేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.




ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయ్ జేఏసీ కన్వీనర్ కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు, అదేవిధంగా టి జి ఓ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్ హౌస్ బిల్లింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్ డైరెక్టర్స్ మహేష్ బాబు సుధారాణి డాక్టర్ సంజయ్ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నూతనంగా టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గంగవరపు బాలకృష్ణ జెడ్ జయపాల్ అన్నలకు ఖమ్మం జిల్లా టీజీవో జిల్లా పక్షాన ఘన సన్మానం చేయడం జరిగింది.

## కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**తిప్పాపూర్ గోశాలలో 137 జతల కోడెల పంపిణీ...**



**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గోవులను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు,పాల్గొన్నారు.



## బుద్ధారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత,గణపురం:**

గణపురం మండలం బుద్ధారం గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనాలకు అవసరమైన స్థలాలను ఈడబ్ల్యూఐడీసీ డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్ కుమార్, గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.అదేవిధంగా, పాఠశాల ప్రహరీ గోడపునరుద్ధరణ పనులు, పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు ఇతర మౌలిక వసతుల కల్పనల కొరకు అధికారులతో చర్చించారు. ఇట్టి అన్ని పనులకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు.త్వరలోనేఅన్ని పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బుద్ధారం గ్రామ బస్టాండు సెంటర్లో కొడవటంచ వెళ్లే దారిలో కొత్తగా నిర్మించనున్నశ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి పనులకు సంబంధించిన అధికారులతో చర్చించారు.

## ఏడుపాయల్లో ఘనంగా రాయదుర్గం జెడ్పి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షరవిజేత,పాపన్నపేట**

హైదరాబాద్ లోని రాయదుర్గం జిల్లా పరిషత్ హై స్కూల్ 1991-1992 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీమాత సన్నిధిలో ఘనంగానిర్వహించారు. పూర్వ విద్యార్థులు అందరు దుర్గాభవానీ మాత అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతోబోనం సమర్పించారు. ఏడుపాయల ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని రాయదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం లో కలుసుకొని ప్రతీ ఒక్కరూ తమ పాత జ్ఞాపకాలను,పాఠశాల జీవితంలో జరిగిన అనుభవాల ను,అనుభూతులను గుర్తు చేసుకున్నారు.అమ్మవారిని దర్శించుకోవడం మహాభాగ్యమని, ఆత్మీయ సమ్మేళనం ద్వారా అందరం కలుసుకోవడం జరిగిందన్నారు. అమ్మవారి దయ ఆశీస్సులు మాపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా దీవించాలని దుర్గాదేవి అమ్మవారిని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో వెంకీ, కుమార్,సునీల్ గౌడ్, మంజుల,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో పూర్తవుతున్న పెండింగ్ పనులు

**అక్షర విజేత, కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ కాప్రా లోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం లో గతవారం ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చే ప్రారంభించబడిన బోరుబావి పనులు దిగ్విజయంగా పూర్తై, ఆలయ ప్రాంగణములో నీటి సమస్య తీరనుంది. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో బోరుబావిలోకి పవర్ బోర్ మోటార్-పంపు దింపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు పొట్టు బాబూరావ్ , పడమటి మల్లారెడ్డి , పబ్బతి నరేందర్ గౌడ్ , ఆలయ ప్రధానార్చకులు రవిమూర్తి శర్మ , క్లర్క్ శ్రీనివాస్ గౌడ్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనంగా విగ్రహ ప్రతిష్ట

**అక్షర విజేత గరిడేపల్లి**

తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు.గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ చరమంద రాజు పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగిర్దర్ ఆగడాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు. చాకలి మంగలి కుమ్మరి దూదేకుల ఇలా బహుజనుల ను ఏకం చేసి మొగల్ చక్రవర్తి ఔరంగజేబును పరిగెత్తించి గోల్కొండ ఖిల్లా ను ఏడు నెలలు పాలించిన సాహస వీరుడు సర్వాయి పాపన్న మహారాజ్ అన్నారు. కేవలం 12,000 మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో భువనగిరి కోటను కేంద్రంగా చేసుకొని 30 సంవత్సరాలు పాలించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేటి యువత పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని పాపన్న జీవితం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించారు. యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్ బత్తిని ధర్మయ్య గౌడ్ చామకూరి గురుస్వామి గౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్, అనంతు చంద్రయ్య గౌడ్ చామకూరి అంజి గౌడ్,అనంతు వీరబాబు గౌడ్, మండవ సైదులు, రాయి కింది వెంకన్న, బత్తిని శివ, పోలంపల్లి అంజి,మెల్సు ఉపేందర్, మండవ రవికుమార్, అనంతు బిక్షం,బండి తిరపయ్య, బత్తిని గురుస్వామి, చామకూరి మహేష్ పోలంపల్లి హుస్సేన్, చామకూరి వెంకటప్పయ్య, నేలపట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మ దేవాలయ సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**



ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ అస్మత్‌పేట్ మెయిన్ రోడ్, లైన్స్ టౌన్ కాలనీలో నల్ల పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యుల వినతికి అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన సొంత నిధులతో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన పూజలను కార్పొరేటర్ తనయుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు రవి, శ్యామ్ మోహన్, ముదిరాజ్ నర్సింగ్, మక్కల మహేష్ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com